701698

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone. 396

కంచి
ధర్మవరం
పెంగుటూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట విజయవాడ

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 23] విజయవాడ • 6-4-1964 సోమవారం [4 పేజీలు 7 న.పై.

"గ్రామ చావిళ్ళవద్ద సత్యాగ్రహ ఉద్యమాన్ని తీవ్రతరం చేయండి"

పశ్చిమగోదావరిజిల్లా పర్యటనలో అఖిలపక్ష నాయకుల ఉద్బోధ

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 5

అదనపు భూమిశిస్తు వసూళ్ళనందర్భ లో గ్రామసావిళ్ళవద్ద పికెటింగ్‌ను ఉధృతం చేయవలసిందని పశ్చిమ గోదావరిజిల్లా పర్యటనలో అఖిలపక్ష కార్యాచరణ సమితి నాయకులు శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, వై. వి. కృష్ణారావుగార్లు ఉద్బోధించారు.

అఖిలపక్ష కార్యాచరణ సమితినాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఎం. ఎల్. ఎ శ్రీ వై. వి. కృష్ణారావుగారలు తమ పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన సందర్భంలో 3 4-64 తేదీన చినమిండ్రకొలను, పెదనిండ్రకొలను, గణపవరం, వడమర విప్పర్రు గ్రామాలలో రైతుల సమావేశాలలో ప్రసంగించారు.

పెదనిండ్రకొలనులో శ్రీ కూనపరాజు రామరాజు (తాతరాజు)గారి ఆధ్యక్షతను జరిగిన సమావేశంలో మాట్లాడుతూ శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, అఖిలపక్ష కార్యాచరణ సమితి తీసుకున్న చర్యలను వివరించారు. ముఖ్యమంత్రి పేర ముందుగానే ఉత్తరం వ్రాసి, 15 రోజుల వ్యవధిలో అదనపు భూమి శిస్తు చట్టాన్ని రద్దుచేయటానికి పూనుకోమని కోరినామని. లేనిచో సత్యాగ్రహానికి రైతాంగం సంసిద్ధమవుతున్నదని నోటీసు నిచ్చామని. జనవారేసీ కదలని సందర్భంలో గత్యంతరం లేక ఏప్రిల్ 3 నుండి రైతాంగం సత్యాగ్రహానికి ఉపక్రమించిందని ఇప్పటికి సుమారు లక్షయాభై వేలమంది సత్యాగ్రహం చేశారన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

ప్రభుత్వం రైతాంగంపట్ల కాఠిన్యం వహించి సత్యాగ్రహోద్యమాన్ని అణగదొక్కటానికి అరెస్టులు, లాఠీచార్జీలు, బాష్పవాయు ప్రయోగం సాగించిందనీ. అయినా రైతాంగం శాంతియుతంగానే సత్యాగ్రహోద్యమాన్ని కొనసాగించారన్నారు. ఈ సత్యాగ్రహోద్యమం దేశరక్షణకు వ్యతిరేకమని కోర్టులలో కేసులు పెట్టారు. శిక్షలు వేశారు. కాని రైతాంగం బెదిరిపోలేదు. సత్యాగ్రహంలో పాల్గొన్నవారిని, ఈ ఉద్యమాన్ని జిలవర్తి సర్వవిధాల సహకరించిన రైతాంగాన్ని అభినందిస్తున్నాను.

ప్రభుత్వం తమ పట్ల కాఠిన్యం వహిస్తోందని గమనించిన రైతాంగం తాము కూడ ప్రభుత్వం పట్ల కాఠిన్యాన్నే వహించారు, అందుకనే అనేక ప్రాంతాల్లో ప్రభుత్వం వసూళ్ళు చేయలేకపోతోంది. ఆర్థికంగా రైతాంగం చితికిపోయింది. అట్టివారికి ఏ సౌకర్యాలు చేయకపోగా అసలే దుర్భరంగానున్న వసూళ్ళను ఈ అదనపు భూమిశిస్తుతో మరింతగా పెంచి రైతు నడుం విరిగేలా వసూళ్ళు విధించింది ఈ ప్రభుత్వం. మన దేశంలో మరే రాష్ట్రంలోను లేనంత హెచ్చుగా వసూళ్ళు మన రాష్ట్రంలో విధించబడ్డాయి. కాంగ్రెస్ ఎం. ఎల్. ఏలలో ఏ కొద్దిమందో తప్ప మిగతా వారందరు ఈ వసూళ్ళను సమర్థించారంటే వారు వసూళ్ళు విధించటమే గొప్ప అనుకుంటున్నట్లున్నారు.

దాన్యాసాగయిన మీ ప్రాంతంలో, రైతాంగం తమకుగల సర్వస్వం ఒడ్డి ఉన్న అతకాలా లన్నిటిని వినియోగించి రెండవపంటకు పెట్టుబడి పెట్టి చేతిలో డబ్బులేక వసూళ్ళు కట్టడానికి నిరాకరించారంటే రైతాంగంయొక్క పరిస్థితి ప్రభుత్వానికి బోధపడి యుండాల్సింది. వసూళ్ళు కట్టమని ఎంత నిర్బంధించినా, అదనంగా నిబ్బందిని ఎంత పెంచినా వసూళ్ళు వసూళ్ళు కుంటుపడినాయంటే దానికి కారణం రైతాంగం ఈ దుర్భరమైన వసూళ్ళు ఇక చెల్లించటానికి నిద్దంగా లేదన్నమాటేగదా? ప్రభుత్వం రైతాంగంపట్ల తన కాఠిన్యాన్ని అధికం చేసినకొద్దీ ప్రతిఘటన ఇంకా పెరిగి ఈ భారాన్ని మోయలేని రైతాంగం వసూళ్ళు చెల్లించటానికి ఇంకా ఎక్కువగా వ్యతిరేకించటం సహజమే కదా! దానికి ఎవరిని నిందించినా, ఏ చర్యలు తీసుకున్నా పరిణామం ప్రభుత్వానికే నష్టం. జైళ్ళలో పెడతామన్నా, శిక్షలు విధిస్తామన్నా రైతాంగం బెదిరే పరిస్థితి లేదని ప్రభుత్వం ఎంత త్వరగా గమనిస్తే అంతమంచిది.

రైతాంగం తమ పట్టు సడలించకుండ ఇకనుండి ఇంకా తీవ్రతరంగా పోరాడటానికి సంసిద్ధంగా ఉంది. ఇకముందు గ్రామగ్రామాన గ్రామ చావిళ్ళవద్ద వసూళ్ళ వసూళ్ళ సందర్భంలో సత్యాగ్రహం కొనసాగించాలని అఖిలపక్ష కార్యాచరణ సమితి నిర్ణయించింది. ఈ విలువునందుకుని ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా రైతాంగం తన ప్రతిఘటనను తీవ్రతరం చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దుచేయటంగాని, తగినంతగా సవరించటంగాని చేసేవరకు పట్టుదలను సడలిందరని ఆశిస్తున్నానన్నారు.

శ్రీ వై. వి. కృష్ణారావుగారు అఖిలపక్ష కార్యాచరణ సమితి రూపొందించిన కార్యక్రమాన్ని వివరించారు. ఉద్యమం సూతసంతాను నడవాలన్నారు.

ఇకముందు రెవిన్యూఆఫీసులవద్ద (తాలూకా జిల్లా కేంద్రాలలో) సత్యాగ్రహం 15 రోజుల కొకసారు నోటీసు యిచ్చి జరపాలన్నారు. వసూళ్ళు వసూళ్ళకు పూనుకున్నపుడల్లా గ్రామ చావిళ్ళవద్ద సత్యాగ్రహం కొనసాగించాలన్నారు. వసూళ్ళు వసూళ్ళ కావటంలేదని, వత్తిడితెచ్చి లాభంలేదని, ప్రభుత్వం అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దుచేయడంగాని, తగినంతగా సవరించడంగాని చేయక తప్పదని, తమ ఈ గార్హవాంఛను, వసూళ్ళ వసూళ్ళపట్ల తమ ప్రతిఘటనను ప్రభుత్వానికి వెంటనే తెలియజేయమని ఆయా నియోజకవర్గాల కాంగ్రెసు శాసనసభ్యులపై వత్తిడి తేవాలన్నారు. గ్రామాలలో సదా సత్యాగ్రహప్రచారం కొనసాగిస్తూ ఉండాలని, ఒక గ్రామ సత్యాగ్రహాల దళం ప్రక్కగ్రామానికి వెళ్ళి అక్కడ వారిని ఉత్సాహపరచి వారు తమ ప్రక్క గ్రామానికి పోయి రైతాంగాన్ని హెచ్చరిస్తూ ఉండే పద్ధతి నిరైతులందుకు కార్యక్రమాన్ని అమలుజరపాలన్నారు. మంత్రుల పర్యటనలలో తమ గ్రామాల కరుదెంచినపుడు రైతాంగం మంత్రులకు బోధపడే రీతిని ప్రభుత్వ మొండి వైఖరి పట్ల తమ ప్రతిఘటనను ప్రబలంగా ప్రదర్శించవలసి యుంటు దన్నారు. అరెస్టులు చేస్తామనీ జైళ్ళలో పెడతామనీ, పెద్ద పెద్ద శిక్షలు వేస్తా

(మిగతా 3 వ పేజీలో)

హోంమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

భారత పాకిస్తాన్ దేశాల దేశీయాంగాల మంత్రుల సమావేశానికి హాజరయ్యే భారత ప్రతినిధి వర్గానికి యివ్వవలసిన ఆదేశాలను గురించి గతనాలుగు రోజులుగా ఢిల్లీలో ఉన్నత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలకో సం త్రులు శ్రీ నందా, శ్రీ కాత్జూ, శ్రీకృష్ణమాచారి, హోం, విదేశాంగ, పునరావాస, కాలుష్య ఉన్నతాధికారులూ పాల్గొన్నారు.

ఈ చర్చలు రేపు కూడా సాగుతాయనీ, శేషపట్ల చర్చల్లో అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి, పాల్గొంటారని తెలుస్తున్నది.

ఏప్రిల్ 8 వ తేదీనాడు ఆదేశాలకు చివరి రూపం యివ్వబడుతుందని ఆశింపబడుతూంది.

న్యూఢిల్లీలో మంగళవారంనాడు ప్రారంభం కానున్న హోంమంత్రుల సమావేశంలో పాల్గొనడానికి భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి కరాచీనుండి యీదినం బయలుదేరినారు.

హోంమంత్రుల సమావేశంలో పాల్గొనే అస్సాం దళానికి ముఖ్యమంత్రి శ్రీ చాలిహా నాయకత్వం వహిస్తారు. ఆ దళంలో చీఫ్ సెక్రెటరీ, పోలీసు అదిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్, పుంటాడు.

దారాంగ్, నాగాంగ్, గోపాల్‌పారా, జిల్లాలలో పాకిస్తాన్ జాతీయులు అత్యధిక సాంద్రతలో వున్నారు. వాళ్లను తిరిగి పాకిస్తాన్‌కు చేర్చే సమస్యలో భారత ప్రతినిధి వర్గానికి సహాయపడడానికి ఆ జిల్లాల పోలీసు సూపరింటెండెంట్లు ఢిల్లీకి ఆహ్వానింపబడినారు.

శ్రీ బాజిపాయ్ వైఖరి

జోధ్‌పూర్, ఏప్రిల్ 4

రాజస్థాన్ జనసంఘం 11 వ మహాసభలో శ్రీ అటల్ బిహారీ వాజపేయ మాట్లాడుతూ, హోంమంత్రుల సమావేశం నిరుపయోగమని సంప్రదింపులద్వారా ఏ సమస్యనైనా పరిష్కారం చేసుకోవాలనే పట్టుదల పాకిస్తాన్‌కు లేదనీ అన్నారు.

భారతదేశపు 'లొంగుబాటు' విధానమే పాకిస్తాన్‌కు ప్రోత్సాహం యిస్తున్నదని ఆయన అన్నారు.

కాశ్మీరు కుట్రకేసులో తుదితీర్పు రాకముందే షేక్ అబ్దుల్లాను విడుదల చేయడం సమర్థనీయం కాదనీ, కాశ్మీరు సమస్య ఇంకా జటిలమౌతుందనీ ఆయన అన్నారు. జాతీయ భద్రతదృష్ట్యా పాకిస్తాన్ జాతీయులను భారత దేశంనుండి పాకిస్తాన్‌కు పంపించివేయాలని ఆయన డిమాండు చేసినారు.

అఖిలపక్ష నాయకుల విజ్ఞప్తి

గుంటూరు, ఏప్రిల్ 5

కరువుభత్యం, బోనస్, తదితర కోర్కెల సాధనకు మార్చి 30 వ తేదీనుండి సమ్మె చేస్తున్న గుంటూరులోని 29 పొగాకు కంపెనీలగుమాస్తాలలో, కొన్నికంపెనీలు గుమాస్తాల కోర్కెలను అంగీకరించినందున ఆ కంపెనీలలో పనిచేస్తున్న గుమాస్తాలు మాత్రం నేడు సమ్మె విరమించారు. మిగతా కంపెనీలలో సమ్మె సాగుతున్నది.

శ్రీయుతులు కె. కృష్ణమూర్తి, యమ్. వెంకటేశ్వరరావు, ఆర్. సత్యనారాయణ, గౌరీశంకర్, తల్లం పేరయ్య, టి. వెంకటస్వామ్య కంపెనీలలో యజమానులు గుమాస్తాల కోర్కెలను ఆమోదించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఏ మేరకు కరువుభత్యాన్ని పెంచారో ఆ మేరకు కరువుభత్యాన్ని పెంచడానికీ, యింటి అద్దె అలవెన్సు ఒకనెల జీతం బోనస్, 15రోజుల గ్రాంట్యుయిటీ ఇవ్వడానికి యజమానులు అంగీకరించారు. పరిణామంగా ఈ అదుకంపెనీలలో సమ్మెను గుమస్తాలు నేటితో విరమించారు మిగతా 23 కంపెనీలలో కొనసాగుతున్నది.

(వి. వి)

మతసామరస్యం కాశ్మీరు అభివృద్ధికి అవసరమని సాదిక్

శ్రీనగర్, ఏప్రిల్ 4

ప్రజలందరూ ఐక్యంగావుండాలనీ, సంపూర్ణ మతసామరస్యాన్ని కాపాడాలనీ, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి మత సామరస్యం అత్యంత విలువైనదనీ కాశ్మీరు ప్రధాని శ్రీ జి. యం. సాదిక్ యీ దినం కాశ్మీరు ప్రజలను ఉద్బోధించారు.

శ్రీ సాదిక్ ఒక పెద్ద బహిరంగసభలో మాట్లాడుతూ, మత సామరస్యానికి అంటే పెట్టుకోడంద్వారా కాశ్మీరు రాష్ట్రానికి దేశంలో ఒక అద్వితీయ స్థానం వుందన్నారు.

ఎన్ని కష్టాలు వున్నా, యీస్థానం నిలబెట్టవలసినవేళ్లో దర్శించారని 'టాస్' వార్తా సంస్థ తెలిపింది.

బల్గేరియా పార్టీ తీర్మానాలు

మొత్తం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని చిందరవందర చేయాలనీ, ఉపద్రవకరమయినతమవంతాను అందరిపైరుద్దరానికీ, చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని బల్గేరియా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ.

(మిగతా 3 వ పేజీలో)

"ఇక మౌనం వహించడంచైనా నాయకుల విచ్ఛిన్నచర్యలకే తోడ్పడగలదు"

సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' హెచ్చరిక

మాస్కో, ఏప్రిల్ 4

చైనా కమ్యూనిస్టు నాయకుల "విచ్ఛిన్న కార్యకలాపాలనూ, దుందుడుకువాదా"న్నీ సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' నేడు తీవ్రంగా ఖండించింది. చైనా నాయకులు "అన్ని హద్దులనూ దాటిపోయార"ని ఆపత్రిక అన్నది.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీకీ, ఇతర దేశాల కమ్యూనిస్టుపార్టీలకూ వ్యతిరేకంగాతమ ఇష్టంవచ్చినట్లు వ్యతిరేక ప్రచారం సాగిస్తున్నారన్నీ "సోవియట్ ప్రజలపైనీ, వారుసాధించిన మహనీయమైనవాటిపైనీ దుమ్మెత్తిపోస్తూ నీచ ప్రచారం సాగిస్తున్నార"న్నీ ఆ పత్రిక ఖండించింది.

"సోవియట్ పార్టీ ఇంకా మౌనం వహిస్తే అది చైనా నాయకుల విచ్ఛిన్నకర కార్యకలాపాలకు మరొక సాధనాన్ని సమకూర్చడమే అవుతుంద"ని 'ఇజ్వెస్తియా' అన్నది.

వివిధ సోవియట్ రిపబ్లిక్‌లలో చర్చ

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ఐక్యతను కాపాడేందుకు సోవియట్, సాగిస్తూన్న కృషిని గురించి సర్వాంగుగు సోవియట్ రిపబ్లిక్‌ల కమ్యూనిస్టు పార్టీల కేంద్ర కమిటీ

పంచాయతీయెన్నికల గుర్తుల పద్ధతి

మార్పుకు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి వ్యతిరేకత

హైదరాబాద్, ఏప్రిల్ 5

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయం యీక్రింది ప్రకటన విడుదలచేసింది:

గ్రామ పంచాయతీ ఎన్నికల గురించి ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. ఆ ప్రకటనలో, అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించడానికి ఒక కొత్తపద్ధతి ప్రకటించబడింది. రాజకీయపార్టీలను సంప్రదించకుండా ప్రభుత్వం యీ కొత్తపద్ధతిని ప్రవేశపెట్టింది. పార్టీ ప్రాతిపదికమీద గుర్తులు కేటాయించే పాత పద్ధతి రద్దు చేయబడి ది. కొత్తపద్ధతి ప్రకారం అక్షర క్రమంలో అభ్యర్థులకు గుర్తులు కేటాయించ బడతాయి. ఈ పద్ధతి అమలులోకి వస్తే ఒక గ్రామంలో ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులకు వేరు వేరు గుర్తులు వస్తాయి. దీనివల్ల వోటర్లలో యెంతో గందరగోళం కలుగుతుంది.

ప్రభుత్వం ఇంత పెద్ద మార్పు చేయదలచుకున్నప్పుడు, వివిధ రాజకీయ పార్టీలను సంప్రదించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది. ప్రభుత్వం యీ నిర్ణయం చేసినప్పుడు, మన గ్రామ సీమలలోని యథార్థ సాంఘిక పరిస్థితులను లెక్కలోకి తీసుకోలేదు మన రాష్ట్రంలో నూటికి 85 మంది నిరక్షరులు ఇబువ ట పరిస్థితులలో ప్రజలు అలవాటు ఎక్కిన ప్రస్తుత నులత పద్ధతిని మార్చడం నిర్హేతుకమూ, ప్రజాస్వామ్య వ్యతిరేకమూ.

ప్రభుత్వం జటిలమైన యీ కొత్త పద్ధతిని వివర్జించి, పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండు చేస్తున్నాము.

పంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ సన్నాహాలు

విజయవాడ, ఏప్రిల్ 4

వచ్చే పంచాయతీ యెన్నికల్లో కాంగ్రెస్ సభ్యులకు మార్గదర్శకత్వం వహించడానికి జిల్లా స్థాయిలో కమిటీలను యేర్పరచాలని నిన్న యిక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించింది.

ఆ కమిటీలో డి. సి. సి. అధ్యక్షుడూ, జిల్లా పరిషత్తు అధ్యక్షుడూ, ఒక ఏ. సి. సి. ప్రతినిధీ వుంటారని తెలుస్తున్నది.

పార్టీ అభ్యర్థులను నిలబెట్టకూడదనే విధానానికి కాంగ్రెస్ కట్టుబడినప్పటికీ, యీ ఎన్నికలప్రాముఖ్యాన్నీ వీరైనన్ని పంచాయతీలకు కాంగ్రెసు ఆశమాయిషీ క్రిందికి తెచ్చుకోవలసిన అవసరాన్నీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం గుర్తించిందని ఒక ప్రతినిధి అన్నారు.

కాంగ్రెస్ సభ్యులలోనే పోటీలేకుండా ఉండేటట్లు కాంగ్రెస్ అభ్యర్థులకు మార్గదర్శకత్వం వహించాలని అందువల్లనే నిర్ణయించ

(మిగతా 3 వ పేజీలో)

"దేశవ్యాపిత నిరసన సమ్మెకు సర్వశక్తుల్ని కేంద్రీకరించండి"

ఏప్రిల్ 15 న పార్లమెంటు ఎదుట తలపెట్టిన సత్యాగ్రహ కార్యక్రమాన్ని రద్దుచేస్తూ జాతీయాందోళనాకమిటీ పిలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

శ్రామిక ప్రజల జాతీయాందోళనాకమిటీ రూపొందించిన 11 అంశాల కోర్కెల ప్రణాళికనెనుక యావత్తు శ్రామిక జనావళిని కేంద్రీకరించి, దేశ వ్యాపితంగా ఒకరోజు సాధారణ సమ్మెకు సన్నాహాలు చేయవలసిందిగా 3, 4 తేదీలలో ఢిల్లీలో సమావేశమయిన శ్రామిక ప్రజల జాతీయ ఆందోళనాకమిటీ ట్రేడ్ యూనియన్‌లకు పిలుపిచ్చింది దేశంలో వివిధకేంద్రాలలో జరిగిన మత కల్లోల దృష్ట్యా ఆయా ప్రాంతాల ముఖ్యులు కార్యకర్తలు కదలటానికి వీలు గానందువల్ల, ఏప్రిల్ 15న పార్లమెంటుముందు జరపాలనుకున్న జాతీయ సత్యాగ్రహాన్ని రద్దు చేసి ఏ తేదీన వీలయితే ఆ తేదీన దేశ వ్యాపిత సమ్మె జరిపేందుకు యావత్తు శక్తిని కేంద్రీకరించి పని చేయమని కార్యకర్తలందరికీ విజ్ఞప్తి చేసింది.

ఏప్రిల్ 3, 4 తేదీలలో న్యూఢిల్లీలో సమావేశమయిన శ్రామికప్రజల జాతీయ ఆందోళనా కమిటీ ఆమోదించిన తీర్మాన పూర్తి పాఠం యిలాస్తుంది:

జాతీయాందోళనా కమిటీ యిచ్చిన పిలుపు నందుకొని, ఏప్రిల్ నెలలో నిరాహారదీక్షలు సదస్సులు అతి ఉత్సాహంతో, పట్టుదలతో, దీక్షతో జయప్రదం చేసిన వందలాది ట్రేడ్ యూనియన్లను, లక్షలాది కార్మికుల్ని అభినందిస్తున్నాం. కార్మికవర్గ ఆందోళనపట్ల తమ గౌరవ సంపీడనాన్ని సానుభూతిని ప్రదర్శించిన సామాన్యప్రజల్ని ఈ సందర్భంలో ఆందోళనా కమిటీ అభినందించకుండా ఉండలేదు.

శ్రామిక ప్రజల జాతీయ ఆందోళనా కమిటీ రూపొందించిన 11 అంశాలుగల కోర్కెల ప్రణాళిక వెనుక సమీకరణ జరగాలనే చైతన్యం ట్రేడ్ యూనియన్ ఉద్యమంలోనేగాక మధ్యతరగతి శ్రామికులలోనూ, మేధావి వర్గంలోనూ దినం దినం పెరుగుతున్న విషయాన్ని కమిటీ గుర్తించింది.

వివిధ పరిశ్రమలు, పారిశ్రామిక సంస్థలలో పనిచేసే కార్మిక ప్రజలు కరువుభత్యం పెరుగుదలకోసం, అధికధరలకు తప్పుడు జీవన వ్యయసూచీలకు నిరసనగానూ ట్రేడ్ యూనియన్ హక్కులకోసం, జరిపే ఆందోళన రోజురోజుకు తీవ్రతరం అవుతున్నది. ఆందోళన తీవ్రం కావటంతోపాటు, ఏ కార్మిక సంఘానికి చెందిన వారయినా, నిత్యం తాము పడుతున్న బాధలు, ఇబ్బందుల కారణంగా ఆందోళన కమిటీ రూపొందించిన కోర్కెల ప్రణాళిక వెనుకబాగాసమీకృతులవు తున్నారు ఐ. యన్. టి. యు. సి, హెచ్. యమ్. యస్, ఇతర కార్మిక సంఘాలు వెంటనే ఐక్య కార్యాచరణకునిద్దంకాకపోయినా, కార్మికులందిమాండ్లను బలపరుస్తూ, వారికి యజమానుల బారినుండి రక్షణ కల్పించటానికి ప్రభుత్వ కార్మిక విధానాలను అభివృద్ధికర సంతాపైపు మార్చడానికీ, సమీకరణకు పూనుకుంటున్నాయి.

ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ప్రజాతంత్ర వ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టడం. ప్రభుత్వంపైన, పారిశ్రామిక యజమానులపైనా నిర్ణయాత్మక ప్రధానాన్ని కలుగచేయడం యావత్తు కార్మికవర్గపు ఐక్యతా పూరిత సమన్వయ కార్యాచరణ ద్వారానే సాధ్యమని ఈ కమిటీ దృఢంగా విశ్వసిస్తున్నది. అటువంటి దేశవ్యాపిత సమైక్యఉద్యమాన్ని నడిపే పలుకుబడి, వనరులు, ఏఒక్క కార్మిక సంఘానికి లేవిమాట కూడాని జం. అయితే కార్మిక సంఘాలు ఐక్యంగా ఈ లక్ష్యసాధనకు పూనుకుంటే, యావత్తు శ్రామికజనాలని తమ ఉమ్మడి కోర్కెల సాధనకు కార్యాచరణలోకి తీసుకురావటం సాధ్యం. ఆ దృష్టితోనే ఆందోళనా కమిటీ 11 అంశాలు గల కోర్కెల ప్రణాళికను రూపొందించింది. ఇప్పటివరకూ వాటి సాధనకు కొంత ఆందోళన జరిగింది కాని ప్రభుత్వంగానీ, యజమానులుగానీ, వీటిలో ఏ ఒక్క కోర్కెను స్పష్టంగా ఆమోదించలేదు. యజమానులుగానీ, ప్రభుత్వంగానీ తమ్మ వాగ్దానాలు చేసినంతమాత్రాన కార్మిక ప్రజల ఇబ్బందులు గడతేరవు.

నిత్యావసర వస్తువుల ధరలు దినం, దినం పెరిగి పోతున్నమాట వాస్తవం కాదని ఎవరూ అనలేరు. ప్రయివేటు, పబ్లిక్‌రంగాలలోని అనేక పరిశ్రమలు, చాకిరీలలో పెట్టాలనేదైనా పాక్షిక సమావేశ ఏకగ్రీవ నిర్ణయాన్ని అమలు జరపటంలేదు. కార్మికుల నిజ వేతనాలు పడిపోతూనే వున్నాయి. ఆహార ధాన్యాల చట్టవ్యాపారం కొనసాగుతూనేవుంది. ఒకటి రెండు పట్టణ కేంద్రాలలో మాత్రం తప్పు డి జీవన వ్యయసూచీలను పాక్షికంగా సవరించారు. బోనస్ కమిషన్ నివేదిక, ప్రభుత్వ వైఖరిలో మరుగునపడింది. యజమానుల కక్ష సాధించే విధానం, ట్రేడ్‌యూనియన్ హక్కుల నిరాకరణ, బలపడుతూనే వైనా కొనసాగిస్తూనే వున్నారు. పేదలపై మోయలేని పన్నులు వేసే విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదనలలో కొనసాగింది. కంచరికి సౌకర్యాలను కల్గించడానికిమాత్రం వెనుకాడలేదు.

బ్యాంకులను జాతీయం చేయాలనే సూచనను ఆర్థికమంత్రి మొండిగా పార్లమెంటుసమావేశంలో తిరస్కరించారు.

శ్రామికుల అవస్థలు రోజు రోజుకు పెరుగుతున్న ఈ పరిస్థితి న్యాయమైన కోర్కెల సాధనకు దేశవ్యాప్తంగా ఒక రోజు నిరసన సమ్మె, హర్తాళ్ అవసరమనే ఆందోళనా కమిటీ విశ్వసిస్తున్నది.

దేశవ్యాపిత సమ్మె అవసరం

ఈ దృష్టితోనే శ్రామిక ప్రజల సమిష్టి ప్రయోజనాల సాధనకు, దేశవ్యాపితంగా బలమైన ఐక్యఉద్యమం అవసరమని అన్ని కేంద్ర ట్రేడ్ యూనియన్లకు, ఫెడరేషన్లకు కమిటీ విజ్ఞప్తి చేసింది.

దేశవ్యాపిత ఐక్య ఉద్యమాన్ని నడిపే విషయంలో, వివిధ సంఘాలమధ్య అంగీకార యోగ్యమయిన పోరాట పద్ధతులను రూపొందించవలసిన అవసరం ఎక్కువగానున్నందువల్లా, వివిధ సంఘాల మధ్య ఐక్యతను ఇంకా పాదింప వలసిన దృష్ట్యా, దేశంలో అనేకచోట్ల ఇటీవల జరిగిన మత కల్లోలాలదృష్ట్యా అనేకమంది ట్రేడ్ యూనియన్ ముఖ్యులు – కార్యకర్తలు ఆయా ప్రాంతాలలో వుండవలసిన అవసరం వున్నందున, ఏప్రిల్ 15 తేదీ నుండి పార్లమెంటుముందు జరపతలచిన సత్యాగ్రహాన్ని ఉపసంహరించడానికి ఆందోళనాకమిటీ నిర్ణయించింది. అదే సందర్భంలో దేశ వ్యాపిత నిరసన సమ్మెకు, తమ యావత్తు శక్తితో కార్యకర్తలు కేంద్రీకరించి పని చేయాలని నిర్ణయించింది.

అనుకూలంగా వుండే ఏ తేదీనయినా దేశవ్యాపిత ఆందోళనకు వీలుగా కార్మిక సంఘాలన్నింటితోనూ, కేంద్ర రాష్ట్ర స్థాయిలలో, వివిధ సంఘాలతో సంప్రదింపులు జరపడానికి శ్రీయుతులు యస్. ఎ. డాంగే, రణేన్, సతీష్ లూంబా, దత్తా దేశముఖ్ ప్రభాకర్, యూసఫ్, ఇంద్రజిత్ గుప్తాలతో ఒక ఉప సంఘాన్నినియమించింది.

డార్జిలింగు కమ్యూనిస్టు నాయకుని అరెస్టు

డార్జిలింగు, ఏప్రిల్ 3

డార్జిలింగు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రతన్‌లాల్ బ్రహ్మన్‌కు బుధవారంనాడు రక్షణ చట్టంక్రింద అరెస్టు చేశారు.

మతసామరస్యం

గ్రీసు, టర్కీ దేశాలతో సైప్రస్ సంధి రద్దు

టర్కీ ప్రధానికి మకారియోస్ లేఖ

నికోసియా, ఏప్రిల్ 4

గ్రీసు, టర్కీదేశాలతో తాను చేసుకొన్న మైత్రీసంధిని రద్దుచేస్తూ నేటిరాత్రి సైప్రస్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

1960 ఏప్రిల్ నెలలో సైప్రస్, గ్రీస్, టర్కీలమధ్య జరిగిన ఒడంబడిక ప్రకారం సైప్రస్‌లో ఆరెంతు దేశాలూ తమ సైన్యాలను విరోధింపుడుకు హక్కునుసంపాదించాయి.

"టర్కీ అతి ప్రధాన విషయాలనే ఉల్లంఘించిన కారణంచేత ఆ ఒడంబడిక రద్దయింది. దానికి సైప్రస్ రిపబ్లికు కట్టుబడి వుండదు." అంటూ అధ్యక్షుడు మకారియోస్, టర్కీ ప్రధాని ఇన్సుల్ ఇనోనూకు శాంతి వ్రాసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

సంధి రద్దుచేసే అధికారం లేదట

టర్కీ విదేశాంగ మంత్రి హుంకారం

అంకారా, ఏప్రిల్ 4

గ్రీసు, టర్కీ దేశాలకు సైప్రస్‌లో సైన్యాలను పెట్టుకొనే అధికారం కలిగించే సంధిని సైప్రస్ రద్దుచేయటానికి అధికారం లేదని టర్కీ విదేశాంగమంత్రి ఫరిదమ్ ఎర్కిన్ నేడిక్కడ అన్నారు.

కొక్కినావద్ద సైప్రస్‌లో పోరు

నికోషియా ఏప్రిల్ 4

సైప్రస్ నభిమోత్తరభాగంలోని కొక్కినా గ్రామం వద్ద నేటి మధ్యాహ్నం కాల్పులు జరిగాయి. నిన్న యీ గ్రామంవద్దనే బారాసగస్తీదళంమీద కాల్పులు జరిగాయి.

గ్రామంలోని టర్కీ జాతీయులకూ, కొండలలోని గ్రీకు జాతీయులకూ మధ్య కాల్పుల విరమణ జరిపింపేటందుకు బారాస దళాలు ప్రయత్నిస్తున్నాయి.

నిన్న ఈ రెండు జాతుల వారిమధ్య కాల్పుల నాపించేటందుకు ప్రయత్నం చేసినప్పుడే బారాస గస్తీదళంమీద అయియోస్ థియోడారస్, పెయినియా గ్రామాలవద్ద కాల్పులు జరిగాయి.

నూజివీడుతాలూకా రైతులపై అదనపుశిస్తు వసూలు ఆపుచేస్తూ హైకోర్టు స్టేఆర్డర్

హైద్రాబాద్, ఏప్రియల్ 4

ఆంధ్ర ప్రభుత్వం విధించిన అదనపు శిస్తు చట్టం చెల్లదని నూజివీడు తాలూకా రైతులు 340 మంది పెట్టుకొన్న పిటిషన్‌ను స్వీకరిస్తూ, విచారణ పూర్తి అయ్యేవరకు వీరివద్ద అదనపు భూమిశిస్తు వసూలు చేయరాదని ఆంధ్ర హైకోర్టు స్టే ఆర్డరుఇచ్చింది.

నూజివీడుతాలూకా కాట్రేనిపాడు గ్రామస్తులు శ్రీ మల్లిపెద్ది దశరథ రామయ్య, మరో 14 గ్రామాలకు చెందిన 340 మంది రైతులు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో రిట్ దాఖలు చేశారు.

ముసునూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ దాసరి వెంకటసుబ్బయ్య, నూజివీడు భూమి తనఖాద్యాంకు డైరక్టరు శ్రీ యనమదల వెంకటప్పయ్య, శ్రీ కలంగర సుబ్బారావు శ్రీ మాదల వెంకటప్పయ్య (ఆకిరిపల్లి), శ్రీ పొట్టూరి శ్రీరాములు (కొర్లకుంట), శ్రీ వల్లభనేని వెంకయ్య (వలసపల్లి), శ్రీ మాదల శేషయ్య (పక్కపల్లి), శ్రీమ

విశాలాంధ్ర

మంత్రుల చిత్తశుద్ధికి పరీక్ష

"మంత్రులలో సైతం చిత్తశుద్ధి లోపించుతూందనే అభిప్రాయం సర్వత్రావ్యాపితంగా వుంది. గత పదహారేళ్ళుగా అధికారంలోవున్న మంత్రులు కొందరు అక్రమ పద్ధతుల ద్వారా భాగ్యవంతులయ్యారనీ, తమ కుటుంబీకులకు, బంధువులకు మంచి వుద్యోగాలను సంపాదించుకున్నారనీ, ప్రజా జీవితంలో వుండాలసిన పవిత్రతను విడనాడి స్వార్థ ప్రయోజనాలను సాధించుకున్నారనీ భావింత బడుతోంది."

అందుచేత మంత్రులు రుజువర్తనులుగా వుండి, పూర్తి చిత్తశుద్ధితో వ్యవహరించినపుడుగాని, ప్రభుత్వ యంత్రాంగంలోనూ వుద్యోగుల్లోనూ పవిత్ర సంప్రదాయాలను సంస్థాపించడం సాధ్యం కాదని సంతానం కమిటి నివేదికల్లో స్పష్టపరచింది.

పరిపాలనలో పాడుకుపోయిన అవినీతిని, అంతగొండితనాన్ని పరిశీలించి, వాటిని తొలగించే మార్గాలను సూచించేందుకు కేంద్ర ప్రభుత్వం శ్రీ కె. సంతానం ఆధ్వర్యాన వివారణ కమిటీని నియమించింది. వారు దేశమంతా పర్యటించి, వివిధ ప్రభుత్వ శాఖలు పనిచేస్తున్న తీరును గమనించి, ప్రజాభిప్రాయాన్ని సేకరించి నివేదికను తయారుచేశారు. 302 పేజీలు కలిగి సుదీర్ఘమైన ఈ నివేదికను ప్రభుత్వ మింకా ప్రకటించలేదు. అందువల్ల పూర్తినివేదికను పరిశీలించే అవకాశం లభించలేదు. కేవలం పత్రికలలో ప్రకటించబడిన సంక్షిప్త సూచనలు మా దృష్టికి వచ్చాయి.

పైన ఉల్లేఖించిన అభిప్రాయాలు సంతానం కమిటి నివేదికలోనివి. "కంచెయే చేనుమేస్తే పంటలను కాపాడగలవారెవ్వరూ వుండరన్న" చందంగా యావత్తు పరిపాలనకు బాధ్యులైన మంత్రులలో లోసుగులుంటే ఉద్యోగులు రుజువర్తనులుగా వుంటారని ఆశించడం సాధ్యంగాదు. ఈ సత్యాన్ని దృష్టిలో వుంచుకొనే కేంద్ర రాష్ట్ర మంత్రులపై వచ్చే అవినీతి ఆరోపణలను పరిశీలించేందుకు, ప్రధానమంత్రి సూచించిన ప్రముఖులతో జాతీయ స్థాయిలో ఒక పానెల్‌ను రాష్ట్రపతి ప్రకటించాలని సంతానం కమిటి సిఫార్సు చేసింది.

పదిమంది శాసనసభ్యులు కలసి వ్రాతపూర్వకంగా ఏ మంత్రిపైన అవినీతి ఆరోపణలను స్వీకరించి అందజేసినప్పటికీ, జాతీయ పానెల్లో నుంచి ముగ్గురు ప్రముఖులతో కాత్కాలిక విచారణ కమిటీని ఆ ప్రభుత్వంనియమించాలిసివుంటుంది. ఆరోపణలకు ఆధారముందని విచారణ కమిటి తేల్చితే మంత్రి రాజీనామా యివ్వాలి. ప్రభుత్వం కేసు పెట్టాలిసి వుంటుంది. అవినీతి కేసులో నేరస్తుడని నిరూపించబడితే, ఆ మంత్రిని బర్తరఫ్ చేయడమేగాక ఎలాంటి బాధ్యతాయుత పదవికి, ఏస్థానికోబడటానికి అనర్హుడని నిర్ణయించాలిసి వుంటుంది.

ఇతరత్రా తమపై అవినీతి ఆరోపణలు వచ్చినపుడు ఆరోపితుడైన మంత్రి తనపునష్టం కేసు పెట్టి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి. ఐతే కేసు నిర్వహణలో ప్రభుత్వం మంత్రికి తోడ్పడాలిసి వుంటుంది. అందుకు సిద్ధంకాని మంత్రి రాజీనామా యివ్వడం సాంప్రదాయంగా చేయాలని కూడా సంతానం కమిటి సిఫార్సు చేసింది.

ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన గురించి నిబంధనలు వున్నట్లుగానే మంత్రులుకూడ తమ ఆస్తిపాస్తులను గురించి తెలియజేయాలనీ, బహుమతులు స్వీకరించరాదనే నిబంధనలను అమలు జరపాలని నివేదిక సూచించింది.

మంత్రులు రుజువర్తనులుగా వుండాలనీ, చిత్తశుద్ధితో వ్యవహరించాలనీ సంతానం కమిటి చేసిన సూచనలు బాగానే వున్నాయి. అవినీతి ఆరోపణలు వచ్చినపుడు ప్రభుత్వము నిర్వహించాల్సిన బాధ్యతను కూడ సరిగానే సూచించారు. కాని వీటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించుతాయా? చిత్తశుద్ధితో అమలు జరుపుతాయా? అన్న దే పందేహాస్పదం.

సంతానం కమిటి ఇదివరలో చేసిన తాత్కాలిక సూచనలప్రకారం కేంద్ర ప్రభుత్వం రెండునెలల క్రిందట న్యాయమూర్తి నిట్టూరి శ్రీనివాసరావును విజిలెన్సు కమిషనర్‌గా నియమించింది. కాని విజిలెన్స్ కమిషనర్ పనిచేసేందుకు అవసరమైన ఆఫీసు, సిబ్బందిని ఇంతవరకు సమకూర్చలేదు. ఉన్నతోద్యోగులందరూ ఎందుకొచ్చిన తెగడ్తలని ఏవగించుకున్నారు. అందుచేత ఉన్నతోద్యోగులంతా విజిలెన్సు కమిషనర్‌తో సహకరించ నిరాకరించుతున్నారని బ్లిట్జ్ వక్రీకరించింది.

అలాగే రాష్ట్రాలలో అవినీతిని అరికట్టేందుకు రాష్ట్ర స్థాయిలో కూడ విజిలెన్సు కమిషనర్‌ను నియమించాలనే మరొక సూచన వుంది. కాని రాష్ట్రప్రభుత్వాలు అందుకు తయారు కావడంలేదు. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి నిర్మూలనశాఖ అన్నిటి తోపాటు మన రాష్ట్రంలో కూడ పరిపాలనా యంత్రాంగంలో, వుద్యోగులలోలంచగొండితనం. అవినీతి విపరీతంగా పెరిగిందని ఇంగితజ్ఞానమున్న వారందరూ గుర్తించిన విషయమే. ఐనప్పటికీసంతానంకమిటిసూచనను ముఖ్యమంత్రితారుచేయడంలేదంటే కేవలం ఆ దుస్సాంప్రదాయాలను నిర్మూలించడానికి పట్టుదల లోపించడమే కారణం.

రాజకీయ పార్టీలు వ్యాపార సంస్థల నుండి విరాళాలను స్వీకరించరాదని, ముఖ్యంగా 'ఎన్నికల సమయంలో పెద్ద మొత్తాలను స్వీకరించే విధానానికి స్వస్తి చెప్పాలనికూడ సంతానం కమిటి నివేదిక సూచించింది. ప్రతి రాజకీయపార్టీ తమ్ము బలపరచే వారినుండి ఏడాదికి ఒక రూపాయి పనులు చేసినా పార్టీ నిర్వహణకు సరిపోతుందని అభిప్రాయపడింది.

కాని పాలక పార్టీగా వుంటున్న కాంగ్రెసు ఈ సూచనను అంగీకరించుతుందా? ఎన్నికల్లో బడా పెట్టుబడిదారులనుండి లక్షలకొలది విరాళాలు ప్రోగుచేసి, ఎన్నికల్లో విపరీతంగా ధనం ఖర్చు పెట్టి విజయం సంపాదించడం, కాంగ్రెసు నాయకులకు అలవాటుగా వుంది. రెండో వైపున పెద్దమొత్తాలిచ్చివగుత్తవ్యాపారులు కాంగ్రెసు మంత్రులను తమ స్వార్థప్రయోజనాలకు వినియోగించుకోవడం కూడా పరిపాటిగా వుంది.

అదుర్లవాటు పూర్తిగా పోవాలంటే వ్యాపారసంస్థలు రాజకీయ పార్టీలకు విరాళాలు యివ్వడాన్ని పూర్తిగా నిషేధించాలిసి వుంటుంది. అలాగే సంతానంకమిటి ఇతర సూచనలు కొంతవరకైనా వినియోగపడాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారంలోవున్న కాంగ్రెస్ మంత్రులు నిజాయితీగా చిత్తశుద్ధితో పనిచేయాలిసి వుంటుంది.

పుస్తక ప్రచురణలో సోవియట్ అగ్రస్థానం

మాస్కో, ఏప్రిల్ 5

ప్రపంచంలో పుస్తక ప్రచురణలో నేడు సోవియట్ దేశం అగ్రస్థానం వహిస్తోంది.

ఒక్క 1963వ సంవత్సరంలోనే సోవియట్ దేశంలో 77,000 గ్రంథాలు 1,260,000,000 ప్రతుల్లో ప్రచురింపబడ్డాయి. అనగా సోవియట్ దేశంలో ప్రతిరోజూ 30,000 పుస్తకాలు ప్రచురింపబడుతున్నాయన్నమాట.

సోవియట్ దేశానికి చెందిన "మెజ్దునరోద్నయా కిన్గి" (విదేశీ వాణిజ్య సంస్థ) అధ్యక్షుడు సెర్జీవన్‌క్రతోవ్, డాక్యుమెంటరీ ప్రదర్శనలో ఇలా వివరించారు. తాను అధ్యక్షం వహిస్తున్న వ్యాపారసంస్థ 90 దేశాల్లోని వ్యాపార సంస్థలతో వాణిజ్యం కొనసాగిస్తున్నదని ఆయన చెప్పారు. ముఖ్యంగా అమ్మివేయబడిన గ్రంథాలు గ్రామీణ పాఠకులు, పోస్టేజి స్టాంపులు మొదలైన వాటిని యీ సంస్థ విదేశాలకు యిగుమతి చేస్తున్నది.

భోపాల్ ఫ్యాక్టరీ కొన్ని విభాగాలలో పని ప్రారంభం

భోపాల్, ఏప్రిల్ 4

భోపాల్ భారీయంత్రాల ఫ్యాక్టరీని మూసివేస్తూ మేనేజిమెంటు ప్రకటించిన తర్వాత నే డుదయం ఫ్యాక్టరీలో కొన్ని విభాగాలలో పని ప్రారంభం అయ్యింది.

వేడుదయంనుంచి పాంతేరిక శిక్షణా శాఖ, వర్క్‌షాపును తెరిచారు.

భోపాల్ ఫ్యాక్టరీని మూసివేస్తూ మేనేజిమెంటు చేసిన నిర్ణయాన్ని అమలు జరగకుండా నిలిపివేయ వలసిందిగా తాత్కాలిక ఇంజెంక్షన్ ఇమ్మనికోరుతూ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు నేడు భోపాల్ కోర్టులో అర్జీదాఖలు చేశారు.

అర్జీపై 13 వ తేదీని విచారణ జరపడానికి కోర్టు నిర్ణయించింది.

ఫ్యాక్టరీని మూసివేయాలనే నిర్ణయానికున్న ప్రాధాన్యత దృష్ట్యా, విచారణను 15 రోజుల వరకు వాయిదా వేయమని మేనేజిమెంటు కోర్టు వారిని కోరింది.

ఐ. యన్. టి. యు. సి. అనుబంధసంస్థ అయిన హెవీ ఎలెక్ట్రికల్స్ ఎంప్లాయీస్ యూనియన్ నిన్న ఫ్యాక్టరీ మూసివేతను" నవాలుచేస్తూ లేబరు కోర్టులో కేసు పెట్టింది. ఫ్యాక్టరీ మూసివేయాలనే మేనేజిమెంటు నిర్ణయం. "న్యాయ విరుద్ధమైన లాకౌట్" అని ఆ అర్జీలోపేర్కొన్నది.

ఫ్యాక్టరీలో ఉత్పత్తిని నేడుకూడా జరగటం లేదు. శిక్షణ తరగతులకు హాజరుకావలసిన 1072మందిలో1503 మందినేడుహాజరయ్యారని వీరుగాక 2000 మంది అత్యవసర పనులు చూస్తున్నారనీ ఫ్యాక్టరీ ప్రతినిధి ఒకరు అన్నారు. ఫ్యాక్టరీచుట్టూ 800 మందిపైగా సాయుధ పోలీసులు కావలా వున్నారు.

తలరోజు మరోనలుగురిని పోలీసులుఅరెస్టు చేశారు. దీనితో అరెస్టయినవారిసంఖ్య73కుపెరిగింది.

అరెస్టయినవారిలో హెవీ ఎలెక్ట్రికల్స్ సర్వెంట్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ యస్. భౌమిక్, కార్యదర్శి యం. దబ్బు, నిధిక్సి వున్నారు.

ఉపగ్రహం 'జౌండ్'

రేడియో సంకేతాల కనుగుణంగా పయనం

మాస్కో, ఏప్రిల్ 4

భూమినుంచి రేడియోద్వారా పంపిన అదేశాలకు అనుగుణంగా సోవియట్ యూనియను ప్రయోగించిన "జౌండ్" రోదసీ స్థావరం తన వేగాన్నీ, తత్కమా మార్చుకొన్నదని సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది. గ్రీన్‌విచ్ కాలమాన ప్రకారం అది నేటి నడి మధ్యాహ్నంవేళకు భూమినుంచి 5 లక్షలమైళ్ళ దూరంలో వుంది.

దాని వేగాన్నీ, గతి మార్గాన్నీ మార్చేటందుకు సంకేతాలు నిన్న రాత్రి ప్రసారం చెయ్యబడ్డాయి. అప్పటికాస్థావరం భూమికి 5 ల. 60 వేల కిలోమీటర్ల దూరంలో వుంది. (రహరుమ 3,47 వేల మైళ్లు) అనుకొన్న విధంగా అచ్చితంగా ఆ మార్పులు జరిగిపోయాయని టాస్ ప్రకటించింది.

మాస్కో కాలమానం ప్రకారం సాయంకాలం 6 గంటలకు "జౌండ్-1" రహరుమ 5,20,000 మైళ్ళ దూరంలో వుంటుంది. పరిశోధన లింకా సాగుతాయని చెప్తున్నారు.

శుక్రగ్రహాన్ని చేరుకొనేటందుకుపంపిన ఒక నరిక్షత్ర ప్రయత్నంగా దీనిని పరిశీలకులు భావిస్తున్నారు. 1962 లో శుక్రగ్రహ పరిశోధనలో వుపయోగించిన మాదిరి పలు అంచెల రాకెట్‌తో పెద్ద బరువుతో ఉపగ్రహాన్ని నేడు కక్ష్యలో ప్రవేశపెట్టడం చూసి వారా విధంగా వూహిస్తున్నారు.

పాకిస్తాన్ కాందిశీకులకు ఖాన్సీవద్ద కాలనీ

జగదల్పూర్, ఏప్రిల్ 4

మనారవాణా శిబిరంలోని 35 కుటుంబాల తూర్పుపాకిస్తాన్ కాందిశీకులకు నిన్న ఖాన్సీ వద్ద మొదటి కాలనీ ప్రారంభించబడింది. డి. ఐ. శె. (దండకారణ్య-బలాంగీర్-కిరిబురు) ప్రాజెక్టు ప్రధాన నిర్వహణాధికారి శ్రీ యు. జి. శె. రావు పర్యవేక్షణలో కుటుంబాలు నూతన శిబిరానికి తరలించబడ్డాయి.

ఖాన్సీకాంపువద్ద శుద్ధిచేసిన మంచినీరు, వైద్యసౌకర్యం, ఆహార ధాన్యాలకు షాపులు ఏర్పాటు చేయబడ్డాయి. వలసవచ్చిన కుటుంబాలకు పక్కాఇళ్ళు నిర్మించేటందుకుప్రయత్నం జరుగుతూంది.

డి. ఐ. శె. ప్రాజెక్టు అధికారులు 5 వేల మంది కాందిశీక కుటుంబాలకు అవాసంకల్పించ వూహుకున్నారు.

ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లోని రాయపూర్, మనా, కురుసే అనే ప్రదేశాలలో రవాణా శిబిరాలలో 52 వేలమంది తూర్పు పాకిస్తాన్ కాందిశీకులుంటున్నారు. క్యాంపులలో మశూచి వ్యాపించడంతో అక్కడున్న వారందరికీ మశూచి, కలరా వ్యతిరేక ఇంజక్షను లిచ్చారు.

విచ్ఛిన్నకారుల చర్యలపై పార్టీ కార్యదర్శివర్గం ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

శుక్రవారంనాడు భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం పార్టీలో కొందరు విచ్ఛిన్నకారులు సాగిస్తున్న విచ్ఛిన్న చర్యలను ఖండిస్తూ దిగువవిధంగా తీర్మానించింది. (దీనిని సంగ్రహంగా ఇదివరకే బెజవాడలాంధ్రలో ఇచ్చాం.)

"భారత కమ్యూనిస్టుపార్టీజాతీయసమితిలోని కొందరు సభ్యులు, కొందరు ప్రదేశకమిటీలు సత్యులూ దేశంలోని అన్నిభాగాలనుంచీ వచ్చిన నిన్నటినుండిఢిల్లీలోసమావేశం జరుపుతున్నారు.

"ఈ సమావేశాన్ని తలపెట్టినవారు పేరుగా ఒక కార్యక్రమాన్ని ప్రకటించారు. సమావేశంముందు రాజకీయ, నిర్మాణ విషయిక నివేదికలను ప్రవేశపెడుతున్నారు. సమావేశంలో సిద్ధాంత విషయాలపై చర్చలు జరుగుతున్నాయి. తామ పేరే ఒక పార్టీగానే వాలా కాలంనుంచి పనిచేస్తున్నట్లు సమావేశ కర్తలు పత్రికా ప్రకటనలో తెలుపుతున్నారు.

"విచ్ఛిన్నకారులు పోటీపార్టీని వేరేనిర్మించేటందుకు కావలసిన హంగులన్నీ తూచుకొన్నాకనే ఈ సమావేశం జరుగుతూంది; తాలా వార్తాపత్రికలు పెట్టారు. కేంద్ర కార్యవర్గం అంటూ ఒకటి ఏర్పరచుకొన్నారు. అక్కడి నుంచి క్రిందకంటా అన్నిస్థాయిలలో కమిటీలను పెట్టారు. రాజ్యసభ ఎన్నికలలో ఒకపోటీ అభ్యర్థినికూడా నిలిపేరు.

"ఈ అన్నిచేదుస్థాన్యాలు ఇది పార్టీనుండి విడిపోయినవారి సమావేశంగా, కొత్తగా పోటీ కమ్యూనిస్టుపార్టీని పెట్టేటందుకు ఏర్పరచిన సమావేశంగా పేర్కొనవలసివస్తూంది. ఇంతవరకూ పార్టీలో ఒకవిభాగంగా మాత్రమే వున్నా, ఇది పార్టీకోసం మరో పార్టీగానే పనిచేస్తూంది. దానినుంచి విభాగం అవుతున్న విచ్ఛిన్నకారుల సమావేశంగా బహిరంగంగానే ప్రకటించుకొంది, ఆ సభలో పాల్గొనే వారంతా భారత కమ్యూనిస్టుపార్టీనుండి విడిపోతున్నట్లు, ఆ విధంగా పార్టీనదంద్వారా తెలియచేస్తున్నారు.

"విభజనకూ, విచ్ఛిన్నానికీ తోడ్పడ వద్దను మానుకోవలసిందని, తమ పోటీ కేంద్రాన్నీ, పోటీ పత్రికలనూ మూసివెయ్యవలసిందనీ, పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి వుండాలిసిందనీ విచ్ఛిన్నకారుల నాయకులకు కమ్యూనిస్టుపార్టీ కేంద్ర నాయకత్వం పదే పదే అభ్యర్థించింది.

"ఐక్యతను కాపాడుకోవడమే కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం విచ్ఛిన్నకారులు తమ పద్ధతులు మార్చుకోడానికి అన్ని అవకాశాలూ కలిగించింది. వారిమీద కఠినంగా క్రమశిక్షణ దర్యలు తీసుకోలేదు. తమ పోటీ పార్టీని కమ్యూనిస్టుపార్టీలో ఒక భాగంగా పనిచేస్తున్న దానిని మూసివేయ వలసిందిగా వారిని కోరింది.

"పార్టీ విజ్ఞప్తులను పాటించకుండా విచ్ఛిన్నకారులు నేడు విచ్ఛిన్నకారుల, విభజన కారుల పార్టీకి ప్రాతిపదిక వేసేటందుకు ఈ సమావేశాన్ని జరుపు తున్నారు.

"ఈ అభరుని ముఖంలోనైనా సరే పార్టీలో ఐక్యతను కోరేవారు విచ్ఛిన్నకారుల ఈ సమావేశాన్ని అక్కడి కక్కడ రద్దు చెరచేటందుకు ప్రయత్నించాలని కోరుతున్నాము."

పనామాకు అమెరికా రాయబారిగా వాషన్

వాషింగ్టన్, ఏప్రిల్ 4

పనామాలో అమెరికా రాయబారిగా శాంతిదళాల దైర్యెక్టరు వాషన్‌ను పంపుతున్నామని అధ్యక్షుడు జాన్సన్ తెలియ జేశారు.

అవసరం వచ్చినప్పుడు అన్ని తీవ్రమైన సమస్యలమీద (నాటో కూటమి) మిత్ర రాజ్యాలు దృఢంగా ఐక్యమౌతాయని తాను విశ్వసిస్తున్నానని, ఎక్కడైనా స్వాతంత్ర్యానికి భంగం కలిగితే అది సమర్థవంతంగా ఎదుర్కొనడానికి సన్నద్ధంగా వుంటాయని అధ్యక్షుడు జాన్సన్ నేడిక్కడ ఒక పత్రికా సమావేశంలో చెప్పారు.

ఉత్తర అట్లాంటిక్ కూటమి నంది 15 వ వార్షికోత్సవ సందర్భంలో ముందు నోటీసు లేకుండానే నే డిక్కడ వైట్‌హౌస్‌లో పత్రికా సమావేశాన్ని యేర్పాటు చేశారు.

పనామాతో తనకుగల అన్ని సమస్యలను అమెరికా పరిష్కరించుకొన గలదని తాను విశ్వసిస్తున్నానని చెబుతూ శాంతిదళాల దైరెక్టరు జాక్ వాషన్‌ను తాను పనామా నూతన రాయబారిగా పంపుతున్నానని ప్రకటించారు.

గత జనవరిలో పనామాకాలువ ప్రాంతంలో జరిగిన అల్లర్లనాటినుండి తమ ఉభయదేశాలనూ వేధుచేసిన సమస్యలను పరిష్కరించు కోవాలని ఉభయ ప్రభుత్వాలూ భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

పనామా ఘర్షణల అనంతరం తెగిపోయిన ఉభయ దేశాల దౌత్య సంబంధాలను పునరుద్ధరిస్తూ, ఉభయ ప్రభుత్వాలూ మార్చిడిచేసుకున్న పత్రాలను గురించి ప్రస్తావిస్తూ, నిన్న ప్రకటించిన ఒప్పందం ప్రకారంగానే ఉభయ దేశాల మధ్య దౌత్య సంబంధాలను పునరుద్ధరించడానికి, పనామా కాల్వ సంధి విషయమై శేషాభిప్రాయాలను తొలగించడానికి వాషన్‌ను పనామాకు పంపుతున్నానని జాన్సన్ ప్రకటించారు.

ఈ నియామకాన్ని కాంగ్రెస్ ధృవీకరించనలోదనే వాషన్ పనామాకు వెళ్ళడాన్ని ఆయన చెప్పారు.

చంద్రలోకంలో మానవుడు బ్రతకగలడా

భూలోక దృష్టిలో చూస్తే మానవుడు చంద్రలోకంలో జీవించడం అంతరం. మొట్టమొదటి విషయం అక్కడ వాతావరణం గాని, గాలిగాని లేవు. అందుచేత ఊపిరి పీల్చడం అసంభవం. మానవ శరీరం, దాని మీద వాతావరణం కలిగించే ఒత్తిడికి అలవాటు అయిపోయింది. చంద్రలోకపు "శూన్యం" లో మానవుని శరీర భాగములపుంటే వీరు మురిగిపోయి అతడుమరణిస్తాడు.

రచన: రోమన్ పొడోల్స్కి

అందుచేత అక్కడికి వెళ్ళాలంటే ఇప్పుడు రోదసిలోకి వెళ్ళేటప్పుడు వేసుకునే దుస్తుల కంటే గట్టి దుస్తులు అవసరం.

మన భూమి మీదవుండే నీరుకూడా చంద్రలోకంలో లేదు. అయినప్పటికీ దానివల్ల పెద్ద చిక్కేమీలేదు. భూమిమీదనుంచి చంద్రలోకంలోకి నీటిని తీసికెళ్ళ వలసిన అవసరం వుండదు. ఎందుచేతనంటే చంద్ర శిలలలో నీరు తప్పకుండా వుండి వుండాలి. రసాయన శాస్త్రవిధులు దానినిపైకి తీయగలరు. మనం పీల్చే ప్రాణవాయువుకి ఒక ఆధారంగా కూడ నీటిని ఉపయోగించ వచ్చును. మొట్టమొదట రోదసీ దుస్తులలోను, ఆ తరువాత చంద్రలోకంలో నివసించే మొదటి గృహాలలోను దాన్ని అందుకు ఉపయోగించవచ్చును. చంద్రశిలలనుండి కూడా ప్రాణవాయువును తీయవచ్చును.

చంద్రునికిఆకర్షణశక్తిదాదాతక్కువ. అందువల్లనే ఒకప్పుడు అక్కడ వాతావరణం లేకుండా పోయింది. కాని, మానవుడు దానికి కొత్త వాతావరణాన్ని ప్రసాదించ గలడు. ఏటా చంద్రలోకం నుంచి కొంత గాలి రోదసీలోకి పోతూవుంటుంది. కాని దానిని తిరిగి నింపడానికి వీలుంది. ఎందుచేతనంటే చంద్రలోకంలో అందుకు సరిపడ ప్రాణవాయువు వుండివుండాలి. భూమిమీదలాగానే అక్కడ కూడా యిసుకరేణు చాలా రాళ్ళలోను అది వుండి వుండాలి. చాలా రాళ్ళలో ఆక్సైడ్సు (ఆక్సిజన్ మిశ్రమాలు) వుంటాయి.

అప్పుడు భూమిమీద వున్నంత సౌఖ్యంగాను చంద్రలోకంలో బ్రతకవచ్చును. ఇంకే ఒక వ్యత్యాసం ఏమిటంటే మానవు డక్కడ ఆరుగెర్లు తేలిక అయిపోతాడు. గురుత్వకు సంబంధించిన వ్యాధులతో బాధపడేవారికి చంద్రలోకంలో కానిబోరియమ్‌లు కట్టడం జరగకపోవచ్చును.

చంద్రలోకంలోవాతావరణాన్ని సృష్టించడం లాభదాయకం కాదని వాదించే శాస్త్రజ్ఞులు కూడా వున్నారు. ఈ నాడు భూమిమీద లేబరేటరీలలో శాస్త్రజ్ఞులు సృష్టించడానికి ప్రయత్నించే ఆదర్శశూన్యత ఇప్పుడు చంద్రలోకంలో వుంది. ఈ నాడు ఉత్తమ శ్రేణికి చెందిన ఉక్కును, తదితర అసాధారణలోహాలను తయారు చేయడానికి ఆ శూన్యత తప్పనిసరిగా అవసరం.

చంద్రలోకం, అత్యంత భావిలోనే భూలోకానికి లోహాలను సప్లయిచేసే ప్రధానకేంద్రం అవుతుందని. భూలోకం నుంచి లోహ కర్మాగారాలన్నీ చంద్రలోకానికి తరలింప బడతాయని ఒక శాస్త్రజ్ఞుడు సూచిస్తున్నాడు. ఈ సిద్ధాంతాలలో ఏది విజయం పొందుతుందో మన తరంలోనే చూడడానికి అవకాశం వుంది.

మానవుడు చంద్రలోకంలోకి ఎప్పుడు దిగుతాడు? అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టం. అది జరగడానికి ఇప్పటినుంచే చంద్రుడు ఎదురు చూస్తున్నాడు.

సోవియట్ యూనియన్‌కు సంబంధించి సంతవరకు, కృశ్చేవ్ చెప్పినట్లు, వెళ్ళేవాళ్ళు సురక్షితంగా భూమికి తిరిగి వచ్చే పూర్తి గ్యారంటీ వున్నప్పుడే మనిషిని చంద్రలోకానికి పంపడం జరుగుతుంది.

ఉరూగ్వేలో గౌలార్ట్‌కు ఆశ్రయం

మాంటివిడియో, ఏప్రిల్ 4

వైద్యక తిరుగుబాటు మూలంగా దించివేయబడిన బ్రెజిల్ అధ్యక్షుడుజోవోలాగౌర్ట్ ఉరూగ్వేలోని మాంటివిడియోకు సమీపంలో ఉన్న ఏకాంత్రయానికి నేడు చేరారు.

28 సంవత్సరాల వయసుగల గౌలార్ట్ సతీమణి సెన్నోరా మేరియా థెరీసా, ఆమెఇద్దరు బిడ్డలు, ఏడేళ్ళ ముత్తాత్రయాళా అధికారులు నిన్న యిక్కడికి చేరారు.

తాము రాజకీయాశ్రయానికి దరఖాస్తు పెట్టుకున్నామని ఆమె తెలియజేసింది.

గతరాత్రి బ్రెజిల్‌లోని ఒక సదివద్ద సరిహద్దును దాటి గౌలార్ట్ ఉరూగ్వేలోని తన కుటుంబాన్ని కలుసుకున్నాడని న్యూయార్కులోని యస్. బి. సి. వార్తాసంస్థ ప్రసారం చేసింది.

బ్రెజిల్ అధ్యక్షుని తొలగింపు

బ్రిటిష్ గయానా ప్రధాని చెడ్డీజగన్ ప్రకటన

జార్జిటవున్, ఏప్రిల్ 4

బ్రెజిల్ అధ్యక్షుడు జోవోగౌలార్ట్ తత్యుదయకర విధానాలను అనుసరిస్తున్నందువల్లనే ఆయన బలవంతంగా అధ్యక్షుడని నుండి తొలగిందబడ్డారనిబ్రిటిష్‌గయానా ప్రధానమంత్రి చెడ్డీజగన్ నేడిక్కడ చెప్పారు.

భూ సంస్కరణలు అమలు జరపడానికి, బ్రెజిల్ జనాభాలో సగంమందికి ఓటు హక్కును నిరాకరించిన 'చదువుకున్నవాడే ఓటు చేయాలన్న' నిబంధనలను తొలగించడానికి గౌలార్ట్ ప్రయత్నించాడని జగన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

దక్షిణ అమెరికా రాష్ట్రాలలోని అనేక ఘటనలను ప్రస్తావిస్తూ, గౌలార్ట్‌లాంటి అత్యుదయ శక్తులను అత్యుదయ నిరోధకులు ఈలాంటి విచ్ఛిన్న చర్యద్వారానే ఎదుర్కొన్నారని ఆయన చెప్పారు.

ఈ అత్యుదయ నిరోధకులు సాంఘిక ఆర్థిక సంస్కరణలను అంగీకరించవలసి వుంటుందని లేదా విప్లవాన్ని ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన హెచ్చరించాడు.

భారతదేశంనుంచి సోవియట్‌కు బ్లేడ్లు

కలకత్తా, ఏప్రిల్ 4

ఈ ఏడాది సోవియటు యూనియన్ భారతదేశంనుంచి 27 కోట్ల బ్లేడ్లను దిగుమతి చేసుకుంటుందని సోవియటు డిప్యూటీ వ్యాపార ప్రతినిధి జె. వి. కానిమోవ్ అన్నారు.

ఏప్రిల్ 2 న ఒక భారతదేశపు కంపెనీతో చేసుకొన్న ఒప్పందం ప్రకారం 9 కోట్లబ్లేడ్లను సోవియట్ యూనియను ఇప్పుడే తీసుకుపోయిందని కూడా ఆయన అన్నాడు. తగినంత నడుకు లేక పోవడంచేత భారతదేశపు కంపెనీలు సోవియట్ యూనియన్ తీసుకుపోవాలసుకున్న సరఫరాచేసేస్థితిలో లేవని అన్నారు.

1963 లో భారతదేశంనుంచి రష్యా 14 కోట్లబ్లేడ్లు తీసుకొంది.

కూనవరం సమితి హెల్త్ విజిటర్‌పై దౌర్జన్యం

కూనవరం, ఏప్రిల్ 5

శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ తహీర్ గారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

విశాఖపట్నం జిల్లా భద్రాచలం తాలూకా, కూనవరం పంచాయతి సమితిలో హెల్త్ విజిటర్‌గా పనిచేస్తున్న శ్రీమతి కె. రెడ్డమ్మ మార్చి 30 తేదీ రాత్రి 8 గంటలకు సమితి ఆఫీసులో స్టోరు కీపరుగా పనిచేస్తున్న నరహరిశెట్టి సూర్యనారాయణమూర్తి, బాబ్ అనే వ్యక్తి సహకారముతో, ఇంటికిపిలిపించి, అక్కడ చెప్పుతో చివరితముగా కొట్టినారు. ఈవిషయం జిల్లాహెల్త్ ఆఫీసరకు సమితి అధ్యక్షుడు బి. డి. వో. ఆ కలసి టెలిగ్రాము కూడా యిచ్చినారు.

దీనికి కారణం మార్చి 30 న గ్రామములో మరిగిపోయిన పచ్చిచేపలు అమ్మచుండగా, హెల్త్ ఇనస్పెక్టరు తమను పకారముతో చేపలపై పెనాయిలు చల్లినారు. ఈ విషయం కాంగ్రెస్ కార్యకర్త అయిన నరహరిశెట్టి ప్రశ్నరూపముగాలో చేపలు అమ్ముకునేవాడు పిర్యాదుచేసినారట. దానిమీదఆయనకుమారుడు సూర్యనారాయణమూర్తి ఆ పెను ఇంటికి పిలిపించి యీ విధముగా చేసినట్లు తెలుస్తోంది.

ఇతనిపైఅధికారులు ఏచర్య తీసుకుంటారో చేచియాడవలసివుంది. ఏచర్య తీసుకోకపోతే శ్రీ వుద్యోగులంక భద్రత వుండదు.

విశాఖ మోటార్ కార్మికసంఘం కార్యదర్శి కేసు ట్రిబ్యునల్‌కు నివేదన

విశాఖ, ఏప్రియల్ 5

విశాఖపట్నం కోఆపరేటివ్ మోటార్ ట్రాన్సుపోర్టు సొసైటీలో చెక్కర్, విశాఖ మోటార్ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ మహమ్మద్ జలార్‌గారి తొలగింపుపై వివాదమూ అదే సొసైటీలో కండక్టరు, సంఘ కార్యవర్గ సభ్యుడు అయిన శ్రీ వై. వి. యస్. మూర్తి రాజుగారిని ఒక నెల సస్పెండు చేయడంపై వచ్చినవివాదమూ, ప్రదేశ్ ప్రభుత్వంచే ట్రిబ్యునల్ విచారణకు నివేదింపబడినవి. (వి. వి.)

ఉన్నతాధికారుల లంచాలకు రు140కోట్లు ముడుపు

ద్వితీయ ప్రణాళిక వ్యయంలో జరిగిందని సంతానం కమిటీ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

ద్వితీయ ప్రణాళికా కాలంలో నూటికి 5 వంతులు అధికార్ల అవినీతి, లంచగొండితనం కార్యకలాపాలకు వ్యయమైనదనుకున్నా, 140 కోట్ల రూపాయల నష్టం సంభవించిందని సంతానం కమిటీ వెల్లడించింది.

1957 నుండి 1962 వరకూ 6 సంవత్సరాలు గడిచిన తర్వాత అధికార్లకు సంబంధించిన 12 వందల అవినీతి కేసులను ఢిల్లీ స్పెషల్ పోలీసు బృందం దర్యాప్తు చేసిందనికూడా ఈ సమితి పేర్కొంది.

ఈ వివరాలన్ని వెల్లడిస్తూ "అవినీతి, లంచగొండితనం క్రింది తరగతి ఉద్యోగులకే పరిమితమైనదని స్పష్టమైంది. దర్యాప్తు జరగవలసిన ఉన్నతాధికారుల అవినీతి కేసులు అధిక సంఖ్యలో వున్నా"యని ఈ కమిటీ పేర్కొంది.

ఉద్యోగులలో ఉన్న అవినీతి, లంచగొండితనం ఏస్

మదురై హైస్కూలు కూలి ఘోరప్రమాదం

40 మంది మరణం; 128 మందికి గాయాలు

మదురై, ఏప్రిల్ 4

మదురై నగరం మధ్యలో సరస్వతీ బాలికోన్నత పాఠశాల మూడంతస్తులభవనం నేటిమధ్యాహ్నం అకస్మాత్తుగా కూలిపోయి నందువల్ల నలభై మంది మరణించగా, 128 మంది గాయపడ్డారు.

సాయంత్రం నాలుగు గంటలకల్లా నలభై మృత కళేబరాలనూ, నూరు మందికి పైగా గాయపడ్డవారిని ఎర్విన్స్ ఆస్పత్రికి చేర్చారు, చనిపోయిన వారిలో ఎక్కువ మంది బాలిక అన్నారు.

ప్రమాద స్థలంనుండి అంబులెన్స్ వ్యానులు ఇంకా ఎక్కువ మృతదేహాలను తీసుకువస్తూనే ఉన్నాయి.

ఈ పాఠశాల కార్మిక శ్రాంతమైన మనిం గారంతో ఉంది.

మరణించినవారిని, గాయపడిన వారిని శిథిలాలనుండి వెలికితీయడానికి మదురై అగ్నిమాపక దళం, మున్సిపల్ అంబులెన్స్ వ్యానులు ఉపయోగించవలసివచ్చింది.

తమ నిర్లక్ష్య గతి ఏమైనదో అని విలపిస్తూ, పిల్లల తల్లి దండ్రులు, బంధువులు ఆ ప్రాంతం అంతటా గుమిగూడారు. పోలీసులు జన సమూహాన్ని అదుపులో పెట్టడం దుస్సాధ్యమై పోయింది.

ఈ దుర్ఘటన జరిగిన సమయంలో పాఠశాలలో దాదాపు 400 మంది విద్యార్థులు క్లాసుల్లో ఉన్నారు.

మరణించిన నలభై మందిలో ఒక ఉపాధ్యాయుడు, ఒక గిర్జిజే ఉపాధ్యాయిని, ఉన్నారు. 128 మందిగాయపడ్డారు. అందులో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిలో ఇద్దరుఉపాధ్యాయినులు ఉన్నారు.

పాఠశాల భవనం కూలడానికి ముందు పెద్ద పెళ్ళధ్వని వినవచ్చిందని, ఆ ధ్వని, వినే నాలు మంది పిల్లలు బయటికి పరుగెత్తారనీ, లేకపోతే ఇంకా చాలామంది చనిపోయి వుండే వారనీ పోలీసుల కథనం.

భవనం మొదట్ల రెండు అంతస్థులు పూర్తిగా కూలి నేల కానుకున్నాయి.

భవనం శిథిలాల నుండి గాయపడినవారిని, మృతులయినవారి దేహాలనుబయటికితీయడానికి అరుగంటలు పట్టింది. భవన ప్రాంతమంతా రక్తం మరకలు కట్టి భీతికొల్పుతున్నది.

ఎర్విన్ హాస్పిటల్ డాక్టర్లు, ఇతర నిపుణులితోపాటు, స్థానిక వైద్య కళాశాల విద్యార్థులు గాయపడినవారికి చికిత్స చేయటంలో తోడ్పడ్డారు.

ఎర్విన్ హాస్పిటల్ అధికారిడాక్టర్ పి. కె. మీనన్ పత్రికలవారితో మాట్లాడుతూ, హాస్పిటల్‌లో చేర్చినవారితో చాలామందికి తలలపై బలమైన గాయాలు తగిలాయని అన్నారు. చాలామందికి ఒళ్ళుబాగా దెబ్బలుకుపోయింది. అనేక మందికి కళ్ళలో ఇసక పడిందని, కంటిడాక్టర్లు వాటిని తీసివేశారని ఆయన అన్నారు.

సీనియర్ సర్జన్లుగల 6 డాక్టర్ల దళాలు గాయపడిన వారికి చికిత్స చేస్తున్నాయి.

చనిపోయినవారి మృతదేహాలను సాయంత్రము 6 గంటలకు వారి వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

చనిపోయిన పిల్లల దేహాలపైపడి, వారి బంధువులు, తల్లిదండ్రులుచేస్తున్న ఆక్రందన తన హృదయాన్ని కదిల్చివేసిందని, హాస్పిటల్ సందర్శించి వచ్చిన ఏ. టి. జి. విలేకరి వ్రాస్తున్నారు. చాలామంది దేహాలు గుర్తుపట్టరానివి వీలు లేకుండా పిండిపిండి అయిపోయాయని ఆయన వర్ణించారు.

హాస్పిటల్‌ను సందర్శించిన వారిలోమద్రాసు హోం మంత్రి శ్రీ కక్కన్, స్థానిక శాసన సభ్యులు, తదితర ముఖ్యులు వున్నారు.

రాష్ట్రపతి సానుభూతి సందేశం

మదురై బాలికోన్నత పాఠశాల కూలి, అనేకమంది పిల్లలు, ఉపాధ్యాయులు మరణించిన సందర్భంలో తన గాఢ సంతాపాన్ని వ్యక్తంచేస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణన్ మద్రాసు ముఖ్యమంత్రికి నేడొక సందేశం పంపారు. "మదురై పాఠశాల భవనం కూలి పిల్లలు, ఉపాధ్యాయులు మరణించారన్న వార్త పన్నుకలచివేసింది. ఈ దురదృష్ట సంఘటనకు గురయిన వారికి నా సానుభూతిని తెలపండి" అని ఆ సందేశంలో వుంది.

మదురై - రామ్‌నాడ్ వాణిజ్యమండలి తీర్మానం

పాఠశాలభవనం కూలి అనేకమంది పిల్లలు, కొందరు ఉపాధ్యాయులు మరణించిన సందర్భంలో అత్యవసరంగా సమావేశమయిన మదురై - రామనాథ్ వాణిజ్యమండలి తమతీవ్ర ఆందోళనకు వ్యక్తపరిచింది. ఈ ఘోర ప్రమాదానికి గురయి మరణించిన పిల్లల తల్లి దండ్రులతో తన సంతాపాన్ని వ్యక్తంచేసింది.

ఈ ప్రమాదానికిగల కారణాలనుశ్రద్ధతో విచారించాలని మండలి కోరింది. ప్రమాద సందర్భంలో క్రైడ్‌యూనియన్లు, తదితర సంస్థలు అందించిన సహకారాన్ని అభినందించింది. గాయపడినవారికి బట్టలు వగైరా కొనడానికి వాణిజ్యమండలి సభ్యులు రు 1500 అప్పటి కప్పుడు విరాళంగా యిచ్చారు.

ప్రమాదవార్త తెలిసిన మద్రాసు గవర్నరు, విజ్ఞరాం మేధి తన సంతాపాన్ని వ్యక్తంచేస్తూ మధురై కలెక్టరుకు సందేశం పంపారు.

అంతర్జాతీయ ద్రవ్య సంస్థ నుండి క్యూబా విరమణ

వాషింగ్టన్, ఏప్రిల్ 4

అంతర్జాతీయ ద్రవ్య సంస్థ నుండి క్యూబా ప్రభుత్వం తన సభ్యత్వాన్ని ఉపసంహరించుకొన్నట్లు నిన్న యిక్కడ ఆ సంస్థ అధికారులు ప్రకటించారు.

పంజాబ్ శాసనసభలో వాకౌట్

చండీఘర్, ఏప్రిల్ 3

పంజాబ్‌లో హరిజనులు పాగుచేసుకొనడానికి భూమి వి శేటాయించవలసినదిగా కోరుతూ కొంతమంది హరిజనులు న్యూఢిల్లీలో గాంధీ సమాధివద్ద నిరాహారదీక్ష సాగిస్తున్న ఉదంతంపైదర్శకొనసాగాలని పంజాబు శాసనసభలో ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలను స్పీకరు త్రోసివేయడంతో హరిజన కాంగ్రెసు శాసనసభ్యులు, ప్రతిపక్ష సభ్యులందరూ సభనుండి వాకౌట్ చేశారు.

వాకౌట్ చేయని వారిలో హరిజన మంత్రి మాస్టర్ గుర్బంత్ సింగ్ మాత్రమే ఉన్నారు.

ఈ వాయిదా తీర్మానాలను కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్షాలూ ప్రతిపాదించాయి.

అంతర్జాతీయ ఆర్థిక సహకార సంస్థ కర్తవ్యం

జెనీవా, ఏప్రిల్ 3

ద్విపక్ష ఆర్థిక ఒడంబడికలనూఅనేకదేశాల మధ్య సమిష్టి ఆర్థికఒడంబడికలనూ క్రమంగా పెంచటం ప్రపంచ ఆర్థిక సహకారాభివృద్ధి సంస్థ లక్ష్యమని ఆసంస్థ ప్రతినిధులు నేడు వాణిజ్య మహాసభకు అందచేసిన నివేదికలో పేర్కొన్నారు.

బడుగుదేశాలకు అందిన సహాయంలో 90 శాతం ఈ సంస్థదేశాల మండే లభ్యమయిన దని ఆ నివేదికలో పేర్కొన్నారు.

బడుగుదేశాలకు అవసరమయిన సాంకేతిక సహాయాన్ని అందచేయడం అంతర్జాతీయ సంస్థనిర్వర్తించవలసిన కర్తవ్యమని పేర్కొన్నారు.

బడుగు దేశాలన్నింటికీ ఒకే రకం వాణిజ్య సంప్రదింపుల పద్ధతి

జెనీవా, ఏప్రిల్ 3

పారిశ్రామికంగా అభివృద్ధి అయిన దేశాలకో పంప్రదింపులు జరిపే విషయంలో బడుగు దేశాలన్నీఒకే పద్ధతినిఅవలంబించేందుకువీలుగా ఒక విధానాన్ని రూపొందించేందుకు 24 గురు సభ్యులతోకూడిన ఒక కమిటీని నియమించడానికి ప్రపంచ వాణిజ్య మహాసభలో పాల్గొంటున్న ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలకు చెందిన ప్రతినిధులు అంగీకరించారు.

75 బడుగుదేశాల ప్రతినిధులు హాజరయిన సమావేశంలో నేటి ఉదయం ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలకు చెందిన ప్రతినిధులు 6 గురు చొప్పున ఈ కమిటీలో వుంటారు. యుగోస్లావియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలనుండి ఒక్కొక్క ప్రతినిధి వుంటారు. ఈ కమిటీ మొదటి సమావేశం రేపు సోమవారం జరుగుతుంది.

దక్షిణ వియత్నాం-ఫ్రాన్సు సంబంధాలు తగతెంపులు జరుగుతవా!

సైగాన్, ఏప్రిల్ 3

ఆగ్నేయాసియాలో ఫ్రాన్సు విధానాలను గురించి స్పష్టీకరించవలసినదిగా దక్షిణ వియత్నాం ఫ్రాన్సును కోరింది. ఫ్రాన్సుతో తమ సంబంధాలను తెగతెంపులు చేసుకొనడానికి దక్షిణ వియత్నాం ప్రధానమంత్రి ఆలోచిస్తున్నారని యిక్కడ ఊహాగానాలు యలలుదేరాయి.

ఫ్రెంచి ప్రభుత్వ విధానాలను స్పష్టీకరించవలసిందన్న దక్షిణవియత్నాం ప్రధాన మంత్రి కోర్కె ననుసరించి దక్షిణ వియత్నాంలో ఫ్రెంచి రాయబారి నిన్న యిక్కడ నుండి బయలుదేరి ఫ్రాన్సు వెళ్ళారు.

జన చైనాను గుర్తిస్తూ ఆగ్నేయాసియా సమస్యలపై తటస్థవైఖరిని కనుగొనాలని గత జనవరిలో గీనాలో చేసిన ప్రకటన ఫ్రెంచి, దక్షిణ వియత్నాం సంబంధాలపై తీవ్ర పరిణామాలు కలుగచేసింది.

ప్రస్తుత పరిస్థితిలో ఈ తాటస్థ్యాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తానని దక్షిణ వియత్నాం ప్రధాని ప్రకటించారు.

ఫ్రెంచి విధానాలపై వివరణ తెలుసుకొనడానికి ఫ్రెంచి రాయబారికి ఈనెల 10వ తేదీ వరకే దక్షిణవియత్నాం గడువునిర్ణయించినదని నేడిక్కడ వార్తలుబట్టి తెలుస్తూవుంది.

ఇక్కడ ఉన్న అనేక ఫ్రెంచి వ్యాపార సంస్థలవారు జాతీయం చేయవచ్చుననే అభిప్రాయంతో తమ తమ వ్యాపారాన్ని నిలుపుదలచేసి, పరికరాలను తీసుకొని వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు.

ఫ్రాన్సు నుండి వెనక్కిరాదలచినంటూ ఏమీ లేదని, ఫ్రెంచి ప్రభుత్వం చేపట్టిన విధానాలను ఆ ప్రభుత్వంనుండే తాను వివరంగాతెలుసుకోగోరుతున్నామని దక్షిణ వియత్నాం విదేశాంగ మంత్రి నేటిరాత్రి రాయబార్‌విదేశకికిచెప్పారు.

ప్రభుత్వం తన సభ్యత్వాన్ని ఉపసంహరించుకొన్నట్లు నిన్న యిక్కడ ఆ సంస్థ అధికారులు ప్రకటించారు.

విజయవాడ మున్సిపాలిటీ వజ్రోత్సవాలు: శ్రీకామరాజ్‌నాడార్‌చే ప్రారంభోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 4

పరిపాలనా సౌలభ్యంకోసం ఆంధ్ర ప్రదేశ్ రాజధాని పురోభివృద్ధి పుణ్యస్థలి, ఆంధ్ర దేశానికి నదిబొడ్డునవుంటూ, కీలక మైన స్థానంలో వున్న విజయవాడ పట్టణమే ఆంధ్రదేశానికి అన్ని విధాలా కేంద్ర నగరంగావిలసిల్లుతూవుందనీ, ఈ నగరం దిన దినాభివృద్ధి చెందాలనీ విజయవాడ పట్టణ మున్సిపాలిటీ వజ్రోత్సవ సభలను నేడిక్కడ ప్రారంభిస్తూ, అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకామరాజ్ నాడార్ తమ తుదకాంక్షలు తెలియజేశారు.

నేడు సాయంత్రం ప్రారంభమైన యీ ఉత్సవాలు మూడు రోజులపాటు జరుగనున్నవి.

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవం జరిపారు. రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య జాతీయ పతాకావిష్కరణ జరిపారు.

ముఖ్యమంత్రితో బాటు శ్రీయుతులు అల్లాపాటి వెంకట్రామయ్య, యం. ఆర్. అప్పారావ్, మీర్ అహమ్మద్ అలీఖాన్, యం. యస్. లక్ష్మీ నరసయ్య, సి. వి. నరసింహారావు, శివరామప్రసాద్ మొదలయిన రాష్ట్ర మంత్రులు, పలు పట్టణ మున్సిపాలిటీల చైర్మన్‌లు, కమిషనర్లు యితర ప్రముఖులు యీ సభకు హాజరైనారు.

ఉత్సవ కమిటీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ అయిన శ్రీ ఎస్.ఎం.ఖుద్దూస్ సదస్సులకు స్వాగతం చెప్పారు.

ప్రముఖుల సందేశాలు

రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, వలువురు కేంద్ర మంత్రులూ, కేరళ, గుజరాత్, మున్న గు రాష్ట్రాల గవర్నర్లు, మరికొన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులూ ఉత్సవాలు జయప్రదం కావాలని శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపారు.

ఈ ఉత్సవసందర్భంగా మున్సిపాలిటీ తరఫున శ్రీ కామరాజ్ నాడార్‌కు పౌరసన్మానమూ, శ్రీ సంజీవరెడ్డికి "నగర గౌరవ పౌర సత్వ" ప్రదానం జరిగింది.

మున్సిపల్ పరిపాలనకు సంబంధించిన వివిధ దశలలో సేవచేసిన శ్రీ మదుసిళ్ళ చిట్టి, డా॥ గోవిందరాజులు, డా॥ దక్షిణామూర్తి, డా॥ టి.వి.యస్.చలపతిరావు, జాగీర్దార్‌గులామ్ మహ్మద్, మహబూబ్ అలీ బేగ్ మొదలగువారికి "పురప్రముఖ" పతకాలిచ్చి సత్కరించారు.

శ్రీ కామరాజ్ ప్రసంగం

ఉత్సవాలను ప్రారంభించిన శ్రీ కామరాజ్ నాడార్ విజయవాడ నగరాన్ని, ఆంధ్రదేశానికి సహజమైన రాజధానిగానూ, కీలక పట్టణంగానూ అభివర్ణించారు.

పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఆంధ్ర, మద్రాసురాష్ట్రాలు వేరుగా ఏర్పడినా ఉభయ రాష్ట్రాల ప్రజలమధ్య అత్యంత సాన్నిహిత్యం కొనసాగుతూనే వుందన్నారు. తమ పక్కరాష్ట్రంలోని కొన్ని గ్రామాలు అచ్చంగా తెలుగు గ్రామాలవలెనే వుంటున్నవని, ఆంధ్రదేశంలో వున్నప్పటికీ తనకు పరాయి రాష్ట్రంలో వున్నట్లనిపించడంలేదని ఆయన అన్నారు.

పరిశ్రమలు,వ్యాపారవాణిజ్యాలు పెంపొందుతున్న పట్టణాల అవసరాలుకూడా పెరుగుతుంటవనీ, ఆ అవసరా లన్నింటినీ తీర్చేటందుకు హెచ్చుఆదాయం సంపాదించాల్సి వుంటుందనీ, ఎన్నులు వసూలుచేయబూనుకుంటే, ప్రజలకు కోపం కలుగుతుందని భయపడటం తగదనీ ఆయన సలహా యిచ్చారు. మున్సిపాలిటీలు తమ అవసరాలు కోసం ప్రభుత్వ సహాయం అర్థించినా అదిగూడా ప్రజల సౌమ్యేచ్ఛనీ, ఆ సౌమ్యేచ్ఛను గూడా ప్రజల నుండి ఎన్నులు రూపంలో రాబట్టవలసే వుంటుందనీ శ్రీ నాడార్ అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డికి నల్లజెండాల ప్రదర్శన

విజయవాడరాకసందర్భంలో

విజయవాడ, ఏప్రిల్ 4

విజయవాడ పురపాలకసంఘ వజ్రోత్సవాలను పురస్కరించుకొని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడికి వచ్చిన సందర్భంలో, కృష్ణాజిల్లా జాతీయ సత్యాగ్రహసమితి నల్లజెండాల ప్రదర్శన జరిపింది.

150మంది ప్రదర్శకులు జిల్లాకిసాన్‌సమ్మేళన్ కార్యాలయంనుండి బయలుదేరి ఆదనపుగుమ్మి చట్టానికివ్యతిరేకంగానూ,రాష్ట్రప్రభుత్వపై జరిగే నిరసనగానూ ప్రదర్శనచేస్తూ బస్సుస్టాండుకు చేరగానే పోలీసులు వారిని నిరోధించి అరెస్టు చేశారు.

శ్రీయుతులు కొమరగిరి కృష్ణ మోహన్ (జనసంఘం), కె. వెంకటేశ్వర్లు (కిసాన్ సమ్మేళన్) ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

"మత సామరస్యాన్ని కాపాడండి"

ప్రజలకు శ్రీ కామరాజ్ విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 4

పాకిస్తాన్‌లోని మైనారిటీలపై ఏ విధమైన దమననీతి కొనసాగుతున్నప్పటికీ భారత దేశంలో మత సామరస్యాన్ని కాపాడవలసి నదిగా అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు అధ్యర్యాన స్థానిక గాంధీజీ పురపాలికోన్నత పాఠశాల ఆవరణలో నేటి సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, మైనారిటీ జాతులపై హత్యాకాండ జరుపుతూ, వేల సంఖ్యలో వారిని వలసిపోయే విధంగా గెంటివేస్తున్నప్పటికీ, భారత దేశంలోని మైనారిటీల ధన,మానాలను రక్షించడమన విమర్శకు ధర్మమని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

"ఆర్థిక రంగంలో అభివృద్ధికి మన శక్తి నంతా వెచ్చించి కష్టపడుతున్న సందర్భంలో పాకిస్తాన్ మనకు అడ్డుపడ సమస్యను కల్పించింది. దీని మూలంగా భారత ఆర్థిక విధానంపై రెండువిధాలైన ప్రభావాలు ప్రసరిస్తున్నాయి. ఒకవైపు శరణార్థుల పునరావాసం, వేరొకవైపు భారత దేశంలోని మైనారిటీల ప్రయోజనాల రక్షణ బాధ్యతలను మనం వహించవలసివచ్చింది" అని చెప్పారు.

ఈ ఘటనలను పురస్కరించుకొని ప్రతీకార చర్యలకు దిగవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈవిధమైన ప్రతీకారచర్యలవల్ల ప్రజాస్వామ్యవ్యవస్థలో మన గౌరవ ప్రతిష్ఠలు చులకన పడమేగాకుండా ప్రభుత్వానికి సూతన రక్షణ సమస్యలను కల్పిస్తాయని కూడ ఆయన అన్నారు.

ప్రజాస్వామిక సోషలిజాన్ని సాధించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని అడ్డుకొట్టాలనే ధ్యేయంతో స్వతంత్రపార్టీ వ్యవహరిస్తున్నదనీ, వీరి యెత్తులకు మోసపోవద్దని ఆయన ప్రజలను హెచ్చరించారు.

'పన్ను లెత్తేస్తే కాళ్ళెత్తాలిసిందే' సుంకు

తర్వాత ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, "ప్రతిపక్షం బాధ్యతారహితంగా ఆపన్ను యెత్తేయాలి, తన పన్ను యెత్తేయాలి అని గోల పెడుతున్నాయనీ, 'పన్ను లెత్తేస్తే చివరకు కాళ్ళెత్తాలిసిందే'నని, అన్నారు.

తాను ముఖ్యమంత్రి పదవి కాంక్షించలేదని అవసరమైతే దీనిని గడ్డివరకతో సహనంగా విసర్జించగలననీ కూడా చెప్పారు. 40 కోట్ల మంది ప్రజలు ఐక్యతతో ఎదిరించబట్టి, చైనా వాళ్ళు పారిపోయారనీ, దేశ వ్యవహారాలలో కూడా ఇలాంటి ఐకమత్యాన్ని ప్రదర్శిస్తే, ఆర్థిక రంగంలోని అన్ని లక్ష్యాలను సాధించవచ్చునని ఆయన అన్నారు.

ప్రారంభంలో శ్రీ సంజీవరెడ్డి కృష్ణరాష్ట్ర కోసరి రాష్ట్రంలో ప్రతిపక్షాలు ప్రారంభించిన

గ్రామబావిళ్ళ వద్ద సత్యాగ్రహం

(1 వ పేజీ తరువాయి)

సుసిజేసే ప్రతిపాదాన్ని కాదనడు చేయవద్దని, ఏ ఉద్యమ విజయానికైనా కొన్ని కష్టాలు, కొంత త్యాగం తప్పవన్నారు.

రైతాంగం ప్రదర్శించిన పట్టుదలకు వారిని అభినందించారు.

పందాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ కూనపరాజు రాయుడురాజుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

తమ పర్యటనలో శ్రీ విశ్వనాథంగారు, శ్రీ వై. వి. కృష్ణారావుగారు సాయంత్రం 4 గంటలకు గణపవరం సినిమా హాలులో పంచాయతి అధ్యక్షులు శ్రీ పేరిదల్ల కన్నంరాజుగారి అధ్యక్షతన జరిగిన రైతుల సమావేశంలో ప్రసంగించారు. శ్రీ పాపాగారు నాయకులను పరిచయంచేస్తూహాజ్లాడినసమ్మతి,శ్రీవిశ్వనాథం గారుమాట్లాడుతూ రైతు పక్షగానుంటూ ఉంటేనే భూమికి పుష్టికలిగిస్తాయనీ, ఎంటగానుండుతాయనీ, దేశం సుఖంగా వుంటుందనీ, ఈసత్యాన్ని గమనించక, రైతును పీడించి, బాధించే ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వమనిపించుకోదన్నారు. అదనపు భూమిశిస్తు చట్టం వల్ల రైతాంగం దుర్భరమైన పరిస్థితులు నెదుర్కొంటుంటం ఆ చట్టాన్ని రద్దు చేయమని, బంజర్లను పంచమని రాష్ట్ర వ్యాపితంగా అక్టోబరు 2వ తేదీన పత్యాగ్రహంచేయటం, మీరు పంపిన అందులో ప్రముఖపాత్ర వహించటం ద్వారా మీ అనుభవంలోనే ఈ ప్రభుత్వ ధోరణి వ్యక్తమైంది. ఈ సందర్భంలో అఖిలపక్ష కార్యాచరణ సమితి రూపొందించిన కార్యక్రమాన్ని జయప్రద మొనర్చవలసిన అవసరాన్ని గుర్తించవలసినదిగా కోరారు.

శ్రీ వై. వి. కృష్ణారావుగారు అఖిలపక్ష కార్యాచరణ సమితి కార్యక్రమాన్ని వివరించి, గణపవరం రైతు ప్రతినిధులు 122 మంది సత్యాగ్రహంచేసి అరెస్టయినందుకు వారిని అభినందించారు. జైలు శిక్షను అనుభవించి వచ్చిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ సంకు అప్పారావుగారు నాయకుల పర్యటన నిధికి విజ్ఞప్తి చేయగా అక్కడి కక్కడే రు 50/-బం రొక్కం విరాళంగా ఇచ్చారు.

అదేరోజు రాత్రి పడమర విప్రర్రుగ్రామంలో శ్రీ దొమ్మకంటి సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగినమహిరంగసభలోకూడా శ్రీయుతులు విశ్వనాథం, వై. వి. కృష్ణారావుగారలు మాట్లాడారు. శ్రీ పంక సత్యనారాయణ ఎం. ఎల్.ఎ. గారుకూడా ఈ సభలో మాట్లాడుతూ ఆ గ్రామ రైతాంగం ఇంతవరకు ప్రదర్శించిన పట్టుదలను, పూనికను ప్రశంసించారు. ఇకముందు కూడ సత్యాగ్రహోద్యమ కార్యక్రమాన్ని జయప్రదమొనర్చటానికి పూనుకుంటారని విశ్వసిస్తున్నామన్నారు. శ్రీ సంకు అప్పారావుగారు భవిష్యత్ కార్యక్రమాన్నిగూర్చి మాట్లాడారు.

ఈ పర్యటనలో పై నాయకులతోబాటు శ్రీ యం. వి. యస్, కవర్లి, ఇందుకూరి సుబ్బరాజుగారలుకూడ పాల్గొన్నారు.

మున్సిపాలిటీగా చిలకలూరిపేట అవతరణ

చిలకలూరిపేట, ఏప్రిల్ 4

గుంటూరు జిల్లా చిలకలూరిపేట మేజరు పంచాయతీ ఏప్రియల్ 1 వ తేదీనుండి మున్సిపాలిటీగా మార్చబడింది. ఆనాడు సర్వరావుపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ విశ్వనాథం మున్సిపల్ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. పట్టణంలోని ఎలుపుపెద్దలు, మాజీ సభ్యులు పంచాయతీ సభ్యులు హాజరైన సభలో స్పెషల్ ఆఫీసరు శ్రీ రామచంద్రదాస్‌గారిని పరిచయం చేశారు. (వి. వి.)

అమెరికా - పనామా దౌత్య సంబంధాల పునరుద్ధరణ

వాషింగటన్, ఏప్రిల్ 4

అమెరికా-పనామా దేశాల మధ్య తిరిగి దౌత్య సంబంధాల నేర్పాటు చేసుకోవడానికి నిన్న ఒప్పందం కుదిరింది.

పనామా కాలువ ప్రాంతంలో జరిగిన కొన్ని సంఘటనల తదుపరి జనవరి మాసంలో దౌత్య సంబంధాలు రద్దయినాయి.

ఉభయదేశాల మధ్య సంపర్కములకు కారణభూతమౌతూవున్న అంశాలను పరిష్కరించుకోవడానికి ఆ ఉభయదేశాలూ సమ్మతించాయని అమెరికా రాష్ట్రాల సంస్థ అధికారులు నిన్న యిక్కడ ప్రకటించారు.

ఆల్జీర్స్‌లో రాజకీయ హత్య

ఆల్జీర్స్, ఏప్రిల్ 4

ఆల్జీరియా పాలక పార్టీ ఎన్ యఫ్.యల్. యస్.కు చెందిన ఒక సభ్యుని శేబిలై ప్రాంతంలో ముగ్గురు, హంతకులు హత్యచేసి నట్లు యీ దినం యిక్కడ తెలియ వచ్చింది.

శేబిలై నగరంనుండి తన గ్రామానికి తిరిగి వస్తుండగా రాజాచెరాడీ హత్య చేయబడినదని ఒక పార్టీ ప్రముఖుడు ఆ విలేకరులకు టెలిఫోన్‌ద్వారా తెలియ జేసినాడు.

హంతకులను చూసినవాళ్ళు వున్నారనీ, హంతకులు యెవరైనదీ తెలుసుననీ, ఐనా వాళ్ళు అరెస్టు కాలేదేనీ ఆయన అన్నారు.

హంతకులు రహస్యంగా పని చేస్తున్న ప్రతిపక్ష పోషిస్తున్న సంఘటన నట్యులు, దెబ్బ దీకి భార్య, ముగ్గురు పిల్లలు వున్నారు.

ఆందోళన రైతులకు ఉపయోగకారికాదంటూ, ఈ ఆందోళన ప్రజాస్వామ్య ప్రణాళికల అభివృద్ధిని కుంటుపరుస్తుందని ఆరోపించారు.

కులమత వివక్షతలేకుండా విద్యార్థులకు ఉపకారవేతనాలు యివ్వడం ముస్సగు లాభకరమైన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తూ వుందన్నారు.

కీనికిముందు పురపాలకసంఘ భవనంవద్ద నుండి ఊరేగింపుగా శ్రీ కామరాజ్‌ను సభాస్థలికి తీసుకువచ్చారు.

చైనా నాయకులపై విమర్శలు

(1 వ పేజీ తరువాయి)

మార్చి 31 వ తేదీని పీకర్గీకరంగా తీర్మానం చేసింది.

చైనా పార్టీ నాయకుల కార్యకలాపాలపై సోవియట్ పార్టీ చేసిన అంతనను ఈతీర్మానం బలపరచింది.

ఆరు రాష్ట్రకాలంలో ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమావేశం జరగాలన్న నోనియట్ ప్రతిపాదనను కూడా ఈ తీర్మానం బలపరిచింది.

సోవియట్‌దేశానికీ, సోవియట్ కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా తాము పాగిస్తూన్న పోరాటులో చైనా నాయకులు నీచాతి నీచమైన అపనిందలనూ, దూషణలనూ, ఆరోపణలనూ తమ ముఖ్య అయుధాలుగా ఉపయోగిస్తున్నారు.

"సోవియట్‌పైన చైనా నాయకులు మోపుతూన్న మహాదారుణమైన ఈ అపనిందలనూ, అపత్యారోపణలనూ పూర్తిగా తృణీకరిస్తుతమే తమ పవిత్రమైన అంతర్జాతీయతా కర్తవ్యంగా బల్గేరియా కమ్యూనిస్టులు గుర్తిస్తున్నారు." అని ఈ తీర్మానం తెలిపింది.

ఇక మౌనం తగదని ఇలిచెవ్

"చైనానాయకుల కార్యకలాపాల విషయమై ప్రస్తుత పరిస్థితిలో ఇక నెంతమాత్రమూ మౌనం వహించడం అసాధ్యము"ని లియానిడ్ ఇలిచెవ్, హంగ్రీ ప్రాంతీయ కమ్యూనిస్టుపార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. చైనా నాయకుల విచ్ఛిన్న కార్యక్రమాలపై ఎదురు దెబ్బ తీయవలసిన సమయం వచ్చిందనిఆయన అన్నారు.

సుస్లోవ్ నివేదికకు వివిధ పార్టీల హర్షం

మాస్కో, ఏప్రిల్ 4

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత విభేదాలు, చైనా దోరణిపై సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి సుస్లోవ్ ఇచ్చిన నివేదికను సోవియట్ కమ్యూనిస్టుపార్టీప్రాంతీయ కమిటీలు సంపూర్తిగా ఆమోదించాయని ప్రావ్దా నేడు తెలియజేసింది.

సోవియట్ అధ్యక్షుడు బ్రెజ్నెవ్, కేంద్రకమిటీ ప్రెసీడియం సభ్యులు పోడ్గోర్నీ, కోసిగిన్, మికోయాన్, పోదగోర్నీ సోవియట్ కమ్యూనిస్టు లంతా కృశ్చేవ్ పై ఆపార విశ్వాసం కలిగియున్నారని ప్రకటించారు. "చైనా నాయకుల హర్మిస్టులు వ్యతిరేక సయా ట్రాటస్కీ విధానాన్ని" వారు నిశితంగా ఖండించారు.

సుస్లోవ్ నివేదికకు ఆస్ట్రియా కమ్యూనిస్టు పార్టీ హర్షం ప్రకటించింది. విశేషాలను పరిశీలించేందుకు ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ జరగాలని కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక "వార్కిసి ఫ్రెమ్" నేడు ప్రచురించింది.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోఐక్యతను పటుతరమొనర్చేందుకై కృశ్చేవ్ చేస్తున్న ప్రయత్నాలను సుస్లోవ్ నివేదిక ప్రతిబింబించిందని, అనివేదికకు బల్గేరియా ప్రజలు తమ హర్షాన్ని ప్రకటిస్తున్నారని బల్గేరియా వార్తాసంస్థ నేడు తెలియచేసింది.

హంగరీ విమోచన వార్షికోత్సవం

బుడాపెస్టు, ఏప్రిల్ 4

19 వ హంగరీ విముక్తి వార్షికోత్సవ సందర్భంలో నేడిక్కడ "హీరోస్క్వేర్"లో జరిగిన వైనిక కవాతుప్రదర్శనను హంగరీ ప్రధాని జానోస్ కాదర్, హంగరీ నాయకులు, సోవియట్ ప్రధాని కృశ్చేవ్ తిలకించారు.

చైనా, అల్బేనియా, యుగోస్లావియా, క్యూబా దేశాలతోసహా 14 సోషలిస్టుదేశాల ఏతాకాలను ఈ ప్రదర్శన సందర్భంలో ఆవిష్కరించారు. స్కోర్బర్‌కు ఎదురుగా మార్క్స్, ఎంగెల్స్, లెనిన్‌ల పెద్దఫొటోలను అమర్చారు.

ఆ సందర్భంలో హంగరీ రక్షణశాఖ మంత్రి జనరల్ లాకోస్

నాగేశ్వరరావు వీడ్కోలుకు రంగులచిత్రం నీరాజనం

"అమరశిల్పి జక్కన్న" చిత్రములో జక్కన్నగా నటించిన శ్రీ నాగేశ్వరరావు నటన అమోఘము. శ్రీ నాగేశ్వరరావు అమెరికా పర్యటనకు వెళ్ళే సందర్భంలో ఈ కడపటి రంగుల చిత్రం వారికి వీడ్కోలు చెప్పింది. ఈ చిత్రంలో శ్రీ నాగేశ్వరరావు శిల్పిగా, ప్రేమికుడుగా, భగ్న ప్రేమికుడుగా, కళా తపస్విగా ఎంతో వైవిధ్యంతో తనకు తానే పోటీగా ప్రదర్శించాడు. చిత్రమునందు పతాక సన్నివేశములలో తన జనితనంలో తప్పు చూపించే వ్యక్తి తన శుత్రుడని తెలియక సవాలుచేసే, ప్రజలు పలికేటప్పుడు, అవమానం పొంది చితిని అందించుకొన్న తరువాత తనను జయించినది తన శిష్యుడేనని తెలుసుకొన్న తరువాత, ఆ తండ్రి పొందే ఆనందానుభూతులను, హావభావాలను శ్రీ నాగేశ్వరరావు ప్రేక్షకుల హృదయాల్ని ఆకర్షించే విధముగా నటించి మరొక శిఖరాగ్రాన్ని అందుకొన్నారు.

నర్తకిగా జనిస్తించిన, కళాసాధనకోసం జక్కన్నను వివాహమాడింది. రాజనర్తకి పదవి వ్యామోహం విడనాడి, భర్తచే అనుమానించబడి, ఎన్నో కష్టాలు నెదుర్కొని, తిరిగి భర్తని కలుసుకొనగలిగింది. అయినా, బేలూరు దేవాలయ నిర్మాణ దీక్షను భగ్నం చేయకూడదని అంకమీద పరోక్షంగానే అతనికి సేవలను చేసే సందర్భములో ది. పరోక్షదేవి నటన మరపురానిది.

కల నిజమయింది

చిన్ననాడు ఎమెస్వార్‌గా పని చేస్తూ, బేలూరు, హలేబీడు దేవాలయాలను సందర్శించి ఆ దేవాలయగాథలను సెల్యులైడ్‌పై చిత్రించాలనే బంగారుకలను నేడు రంగులలోచిత్రించి తన జీవితాన్ని సార్థకం చేసుకున్నాడు శ్రీ బి. యస్. రంగా. శ్రీ బి. యస్. రంగా ఇప్పటి వరకు 9 తెలుగుచిత్రాలు, 14ఇతరభాషా చిత్రాలను నిర్మించారు. తెనాలి రామకృష్ణ చిత్రము ను నిర్మించి, అఖిలభారత ప్రశంసాపత్రం, దక్షిణ భారత రజతపతకం పొందుటయేగాక ప్రేక్షకుల అదరాభిమానాలను చూరగొన్నారు ఆ నాటు. ఈ నాడు అమరశిల్పి జక్కన్న రంగులలో నిర్మించి రాష్ట్రపతి యోగ్యతాపత్రం పొంది, తెలుగులో నిర్మించబడిన మొదటి తెలుగు ఈస్ట్‌మన్ కలర్ చిత్రనిర్మాతగా పేరు పొందాయ శ్రీ రంగా.

అమరశిల్పి జక్కన్న ఒక అద్భుత సృష్టి

"భారత శిల్పసంపద వెనుకవున్న గాథను శ్రీ బి. యస్. రంగా అనేక వ్యయ ప్రయాసలకోర్చి రంగులలో రూపొందించిన 'అమరశిల్పి జక్కన్న' వంటి వర్ణచిత్రాలు తెలుగులో ఇతోధికంగా రావాలి. అప్పుడే మన పరిశ్రమకు మంచి భవిష్యత్తు వుంటుంది" అని శ్రీ బి. ఎస్. రంగాను అభినందిస్తూ శ్రీ నీలం సంజీవరెడ్డి వివరించారు.

అమృతవాహినిని మైమరపించే సంగీత వాహిని

చలనచిత్ర పరిశ్రమలో శ్రీ ఎస్. రాజేశ్వరరావుకు ప్రత్యేక స్థానంవుంది. ఆ ప్రత్యేకత ఏమిటో అమరశిల్పిజక్కన్న చిత్రంచూస్తే అర్థమౌతుంది. వేలు సంవత్సరాలనాటి జంత్రాలనే వాడినా యీ చిత్రంలో ఆధునికత ఎంతమాత్రమూ లోపించలేదు.

పంచమవేణి సంగమం

వీనుల విందొనర్చే సంగీతం, కమనీయమైన నృత్యాలు, ప్రశంసనీయమైన కళ, మనమే ఆ ప్రాంతాలలో విహరిస్తున్నామా అనిపించే ఫొటోగ్రఫీ, పరిపూర్ణత చెందిన నటీనటులతో సమ్మిళితమయిన 'అమరశిల్పి జక్కన్న' పంచమవేణీ సంగమం అనవచ్చు.

కవుల వాగ్ఝరిమధురిమను ప్రవహింపజేసిన 'అమరశిల్ప జక్కన్న'

వరంగల్‌కోనిరామప్ప దేవాలయపై తవన్ని ఊనికవిజాదేశంఉప్పొంగగా శ్రీ సి. నారాయణరెడ్డి కలంనుండి వెలువడిన 'ఈ నల్లనివిరాలలో ఏ కన్నులు దాగెనో' అనే సంగీతరూపకం ఆవిర్భవించింది. దీనిని ఘంటసాల గ్రామ్యగా గానంచేయగా, అమరశిల్పి జక్కన్న చిత్రంలో జక్కని ప్రకృతి దృశ్యాలమధ్య మనోహరంగా చిత్రీకరించారు.

అలాగే బేలూరులోని దేవాలయాలపై వెలిచిన జవరాండ్రను వర్ణిస్తూ సముద్రాల వ్రాసిన గేయం ఆ నాడు ఆ శిల్పి తాను సృష్టించిన శిల్పాలకు చేసిన వ్యాఖ్యానానికి అక్షర రూపంగా పుండి భావకవైక్యతను పీడింపచేసింది. అలాగే "అద్దములో నీ చెలువు తిలకించకు ప్రేయసీ, అలిగేవు నీపాటి చెలిగా తలపోసి, అనే పాట ఎంతో భావగర్భంగా వుంది. ప్రేయసీ, అద్దంలో చూడబోకు, అద్దంలో చూచినట్లయితే నీ ప్రతిబింబాన్ని సవతిగా భావించి అలుగ గలవు-అని అర్థం. ఇలాగే చిత్రంలోని ప్రతిపాటా, పాటలోని ప్రతి మాటా ఎంతో అర్థంతో కూడుకొని వున్నాయి.

తెలుగుచిత్రాలు - కలర్

హాలీవుడ్ చిత్రాలలోని ప్రకృతి రమణీయతను చూచి మనం అచ్చెరువొందుతాము, కారణం: ఈస్ట్‌మన్‌కలర్‌లోనో, ఈస్టన్‌కలర్‌లోనో అవి వుండడమే. ఆయా ప్రదేశాల అందచందాలు యథాతథంగా సెల్యులైడ్‌పై కన్పించాలంటే ఈ కలర్‌లో తీయడం అవసరం. భారతీయ సంస్కృతి, నాగరికత అతి ప్రాచీనమయినవి, అజంతా, ఎల్లోరా గుహాలలోని అపరూప చిత్రాలు, అలనాటి మన సంస్కృతిని తేటతెల్లం చేస్తాయి. వీటిని చిత్రంలో అదే రంగులలో చూపించినట్లయితే అందముంటుంది. మన ప్రాచీన సాంస్కృతిక విషయాలను ఇకముందు చలన చిత్రాలుగా నిర్మించేటప్పుడు వాటిని వర్ణ చిత్రాలుగా తీస్తే అవి మరింత అందంగా వుంటుంది.

అమరశిల్పి జక్కన్న తెలుగులో నిర్మించబడిన మొట్టమొదటి ఈస్టుమన్ కలర్ చిత్రం. ప్రాంతీయ భాషా చిత్రాలకు 10 ప్రింట్లు వీలింపు మాత్రమే యివ్వాలనే జాయింట్ కంట్రోలర్ నూతన ఒక విధంగా తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆటంకంగావుందని చెప్పక తప్పదు.

తెలుగుభాష భారతదేశంలో రెండవస్థానం ఆక్రమించివుంది. అలాగే భారతదేశంలో చలన చిత్ర పరిశ్రమలో తెలుగు పరిశ్రమకు మూడవ స్థానంవుంది. ప్రాంతీయంగా ఇంతస్థాయిగల వున్నాజాతీయ, అంతర్జాతీయస్థాయిని అందుకోలేకపోతున్నామని అందరికీ తెలుసు. దానికి కారణం ఏమైనప్పటికీ తెలుగు చిత్రపరిశ్రమ కొత్తస్థాయిని సంతరించుకుందోంది.

రేడియో

మంగళవారం, ఏప్రిల్ 7
శక 1886 చైత్ర 18

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని: పింగళి లక్ష్మీకాంతంగారి శేషాలహరి; 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె. వా: 7-15 దశురంగం, 7-30 పల్లికార్డున్ పమ్మూర్, 8-00 అం. వా. 8-15 ప్రాంజలి, 8-30 అర్థాల లలితాదేవి; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు, 1-00 వనితావాణి 1-30 లలిత సంగీతం, 1-40 హిం. వా. 1-50 తె. వా. 2.00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 నేటి విశేషం: 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు, 7-30 సాహిత్యనందిని, 7-45 రేడియో వార్తావాహిని: 8-00 పాండవజన్యం-రూపకం: 8-30 శ్రోతల ఉత్తరాలకు-జవాబులు, 8-45 పిల్లల సంగీతం, 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా, 9-15 ఆంగ్లమున: 9-25 లలిత సంగీతం, 9-30 హైద్రాబాద్‌వలె, 10.00 అర్థాల లలితాదేవి, 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఏ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ, 6-40 అం. వా: 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె. వా, 7-15 ఈ మాసపు పాటలు 7-20 సంగీత శిక్షణ: 7-30 భజన్ - ఇరానిరాగం: 7-45 రాగమంజరి, 8-00 అం. వా: 8-15 విజయవాడ వలె, 8-30 విజయవాడవలె, 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 వనితావాణి, 1-30 వాద్యగోష్ఠి, 1-40 హిం. వా. 1-50 తె. వా, 2-00 హైద. వలె: 2-10 ఉ. వా: 2-20 హైద. వలె: 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గీత్: ఇరాని రాగం: 6-30 నగరవాణి, 7-00 తె. వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 హైద. వలె: 7-45 వార్తావాహిని: 8-00 మీరు కోరిన పాటలు: 8-30 అర్; అమృతవల్లి, 8-50 ఈరోజు పార్లమెంటు, 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా 9-30 ప్రపంచ ఆరోగ్య దినము-రూపకం (తెలుగు), 10-00 సరోద్, 10-30 అం. వా, 10-35 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హైద. ఎ. వలె: 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)
8-00 హైద. ఎ. వలె: 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హైద. ఎ. వలె. 2-00 అర్. అమృతవల్లి, 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హైద. ఎ. వలె; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు, 7-30 వి. రిలే, 7-45 హైద. ఎ. వలె, 9-15 ఆంగ్లమున; 9-25 విరామ సంగీతం: 9-30 హైద. ఎ. వలె: 10-00 ద్వారం వెంకటస్వామినాయుడు - వయొలిన్; 10-30 హైద.ఎ.వలె, 10-35 సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళగానం: 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి; 7-30 మ. ఎ. వలె. 8-00 అం. వా. 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 సమాప్తి.

1-00 సి. సరోజ. సి. లలిత: 1-30 అం. వా: 1-40 గీతమంజరి; 1-50 తె. వా. 2-00 మధురగీతం.2-10మ ఎ.వలె. 2-30సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా. 6-05 మ. ఎ. వలె: 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ (తమిళం): 6-35 ప్రపంచ ఆరోగ్యదినము-ప్రసంగం (తమిళం). 6-45 టి. కె. వల్లభై: 7-00 తె. వా. 7-15 వేణువు, క్లారినెట్. నిలయ విద్వాంసులు. 7-30 నాటిక (తమిళం). 7-45 మ. ఎ. వలె: 8-50 రెండవరోజు పార్లమెంటు: 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున. 9-40 సంగీత మృదుమ - 10-35 సమాప్తి-జనగణమన.

సర్వజన మనోరంజకంగా వుంటుంది.

అమరశిల్పి జక్కన్న తెలుగులో నిర్మించబడిన మొట్టమొదటి ఈస్టుమన్ కలర్ చిత్రం. ప్రాంతీయ భాషా చిత్రాలకు 10 ప్రింట్లు వీలింపు మాత్రమే యివ్వాలనే జాయింట్ కంట్రోలర్ నూతన ఒక విధంగా తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆటంకంగావుందని చెప్పక తప్పదు.

తెలుగుభాష భారతదేశంలో రెండవస్థానం ఆక్రమించివుంది. అలాగే భారతదేశంలో చలన చిత్ర పరిశ్రమలో తెలుగు పరిశ్రమకు మూడవ స్థానంవుంది. ప్రాంతీయంగా ఇంతస్థాయిగల వున్నాజాతీయ, అంతర్జాతీయస్థాయిని అందుకోలేకపోతున్నామని అందరికీ తెలుసు. దానికి కారణం ఏమైనప్పటికీ తెలుగు చిత్రపరిశ్రమ కొత్తస్థాయిని సంతరించుకుందోంది.

విదేశీ ప్రైవేటు పెట్టుబడులవల్ల బడుగుదేశాలకు కల్గే నష్టం

ప్రపంచ వాణిజ్యమహాసభలో పాల్గొంటున్న సోవియట్ ప్రతినిధి వివరణ

జెనీవా, ఏప్రిల్ 6

బడుగుదేశాలలోకి విదేశీ ప్రయివేటు పెట్టుబడులు ప్రవేశించటంవల్ల ఆదేశాలకు లాభంకంటే నష్టమేకలుగుతున్నదని ప్రపంచ వాణిజ్య మహాసభలో పాల్గొంటున్న సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు ఎన్. ఎస్. ఏటాలిచిప్ అన్నారు.

ఎక్కడ ఎక్కువ లాభాలు వస్తాయను కుంటే అక్కడికి ప్రైవేటు పెట్టుబడిదారులు వెళ్ళటం దీనికి కారణమని ఆయన అన్నారు. అదే సందర్భంలో సోవియట్ యూనియన్ తానిచ్చే అప్పులు, సహాయం, చాలా స్వల్ప వడ్డీకి యిస్తున్నదనీ, సోవియట్ సహాయంతో నిర్మించే పరిశ్రమలు పూర్తవటంతో ఆ పరిశ్రమలు ఆయా దేశాల జాతీయ ఆస్తిగాపరిణతి చెందుతాయని అన్నారు. అందువల్ల సోవియట్ సహాయంతో,లేక సోవియట్ పెట్టుబడితో నిర్మించుకునే బడుగుదేశాల పరిశ్రమల నుండి రష్యా లాభాలు ఆర్జించే సమస్యగానీ, ఉద్భవించగానీ లేదన్నారు.

ప్రస్తుత వాణిజ్య మహాసభ వ్యవహార సరళిపై కొనసాగుతున్నదనీ, మంచి ఫలితాలు రావాలంటే ఇదే విధంగా మహాసభ కొనసాగాలనీ అన్నారు.

అభివృద్ధి అవుతున్న బడుగు దేశాలతో తన వాణిజ్యాన్ని సోవియటు యూనియన్ అభివృద్ధి చేసుకుంటున్నది. భారత, ఇండోనీషియా, బర్మా, అరబ్ రిపబ్లిక్, చైనా, మాలీ దేశాలతో సోవియట్ యూనియన్ విస్తృత వాణిజ్యాన్ని కల్గివున్నదనీ, ఆ దేశాలలో తయారయ్యే అనేక సరకులను సోవియటు యూనియన్ దిగుమతి చేసుకుంటున్నదని అన్నారు.

తమకు అవసరమైన కొన్ని తన్నుపులను, కృత్రిమంగా తయారుచేయడానికి సోవియటు చేసే ప్రయత్నాలను గురించి అడిగిన ప్రశ్నకు ఆయనసమాధానంచెబుతూ, కాఫీకి ప్రత్యామ్నాయంగా మరో కృత్రిమ పదార్థాన్ని తయారు చేయడానికి ప్రయత్నించివలసయ్యామన్నాడు

రష్యాలో కృత్రిమరబ్బరును పెద్దఎత్తున తయారుచేసినా, మామూలు రబ్బరుకూడా విదేశాల నుండి దిగుమతిచేసుకుంటున్నామని వివరించారు.

దక్షణాఫ్రికా మినహా ఏ విదేశంపట్ల తాము వాణిజ్య విషయంలో వివక్ష చూపటంలేదని పేర్కొన్నారు.

చౌకధరలకు విజ్ఞానశాస్త్ర గ్రంథాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 4

శాస్త్ర విజ్ఞాన గ్రంథాలను చౌకధరలకు భారీ యెత్తున సరఫరా చేసి భారతదేశానికి సహాయ పడడానికి రష్యా, అమెరికా, బ్రిటన్ దేశాలు అంగీకరించినాయని, యీ దినం ఇక్కడికి వచ్చిన కేంద్ర విద్యామంత్రి శ్రీ యు. సి. చాగ్లా అన్నారు.

విజ్ఞాన శాస్త్రం, ఇంజనీరింగు, వైద్య శాస్త్రాల పాఠ్యగ్రంథాలలో అత్యధిక భాగం, ఒక ప్రణాళికాబద్ధ కార్యక్రమం ప్రకారం దేశంలోనే అచ్చువేయబడి సంపాకం చేయబడుతాయని ఆయన అన్నారు.

ఈ ఉదయం ప్రాంతీయ పరిశోధనాగారం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఆయన యీ విషయాలు వెల్లడించినారు.

విదేశాలలో నివశిస్తున్న భారతీయ శాస్త్రజ్ఞులను మన దేశంలోనే వినియోగించగల అవకాశంవుంది. గనుక వారు మాతృదేశానికి తిరిగి రావచ్చునని ఆయన అన్నారు.

అఖిల భారత విద్యా సర్వేకు రాష్ట్రాలలో అత్యధిక భాగం సమ్మతించినా, కానీ, విద్యను ఉమ్మడి అంశం (కాన్‌కరంట్‌సబ్జెక్ట్)గా చేయడంలో కొన్ని యిబ్బందులు వున్నాయని ఆయన అన్నారు.

సోవియట్ యూనియన్‌లో ఆయుర్వృద్ధి

మాస్కో, ఏప్రిల్ 5

గ్రామీక ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి, నిరంతరం మెరుగు పర్చడానికి సోవియట్ ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తోంది. జన సామాన్యపు జీవిత, సాంస్కృతిక స్థాయిలను పెంచడంలోను, ప్రజారోగ్యం విషయంలోను సోవియట్ యూనియన్ బ్రహ్మాండమైన విజయాలను సాధించింది.

సోవియట్ పౌరులందరికీ వైద్యం ఉచితం. ప్రతి ఎదివేలమంది పౌరులకు వున్న డాక్టర్ల సంఖ్యలో సోవియట్ యూనియన్ అన్ని ఇతర దేశాలను మించింది. విప్లవానికి పూర్వం రష్యాలో 23 వేలమంది డాక్టర్లుండేవారు. అంటే ప్రతిఇరువై వేలమంది ప్రజలకు ముగ్గురు డాక్టర్లుండేవారన్నమాట. 1963 అరంభానికి ప్రతి పదివేల మంది ప్రజలకు (దంతవైద్యులుగాక) పదకొండువందల డాక్టర్లున్నారు 1961 లెక్కల ప్రకారం అమెరికాలో ప్రతి పదివేల మంది ప్రజలకు 12 డాక్టర్లు వున్నారు.

పరిశోధన, జీవితంలోను మంచి ఎత్తిన్నులను కూడగ చేయడం, ఆరోగ్య రక్షణలోను, వైద్య సేవలోను విజయాలను సాధించడం మూలంగా మరణాల సంఖ్య తగ్గింది. ఆయుర్దాయం పెరిగింది.

విప్లవానికి పూర్వం రష్యాలో మరణాల సంఖ్య అమెరికా, బ్రిటన్‌లలో కంటే రెండు రెట్లు, ఫ్రాన్సులో కంటే 1½ రెట్లు ఎక్కువగా వుండేది. 1958-59 నాటికి సోవియట్ యూనియన్‌లో మరణాలు నూటికి 75 వంతులు తగ్గాయి. వెయ్యికి 7.4 మరణా లుండేవి. 1961లో అది 7.2 మాత్రమే వుంది.

1962 లో అన్ని దేశాలలో లాగనే తీవ్రమైన అంటు వ్యాధుల మూలంగా సోవియట్ యూనియన్‌లోకూడ మరణాల సంఖ్య పెరిగింది. వెయ్యికి 7.5 అయింది. అయినప్పటికికూడ అది బ్రిటన్‌లోని మరణాల సంఖ్య కంటే 37 శాతం తక్కువ. ఫ్రాన్సుకంటే 35 శాతం తక్కువ. అమెరికా కంటే 21 శాతం తక్కువ. ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత తక్కువ మరణాలు సంభవించే దేశంగానే సోవియట్ యూనియన్ వుంది.

సోవియట్ యూనియన్‌లో శిశు మరణాలు బాగా తగ్గిపోయాయి. విప్లవానికి పూర్వంతో పోల్చిచూస్తే 1961 నాటికి అవి 88.8 శాతం తగ్గాయి. 1913 లో ఒక ఏడాదిలోయినా బ్రతకకుండా మరణించే శిశువులసంఖ్య నూటికి 27 కంటే ఎక్కువే వుండేది. ఇప్పుడది నూటికి 3 కంటే ఎక్కువ లేదు.

1-5 సంవత్సరాలమధ్య మరణించే పిల్లల సంఖ్యకూడా చాలాతగ్గింది. 1926-27 తో పోల్చిచూస్తే 1955-59 నాటికది 87-89 శాతం తగ్గింది.

అంతర్జాతీయ లెక్కల జాబితా ప్రకారం ఎక్కువ జీవన ప్రమాణాలుగల దేశాలలో జీవించే ప్రజలకంటే తక్కువజీవనప్రమాణాలుగల దేశాలలో జీవించే ప్రజల ఆయుర్దాయం 50 శాతం తక్కువగా వుంది.

జారు చక్రవర్తుల రష్యాలో అన్ని దేశాల కంటే మరణాలు ఎక్కువగా వుండేవి. దాహాషా ఆయుర్దాయం 32 సంవత్సరాలు వుండేది. 1926 - 27 లో సోవియట్ యూనియన్‌లో దాహాషా ఆయుర్దాయం 44 ఏళ్ళు. 1958-59 లో 69 ఏళ్ళు. 1960-61 లో 70 ఏళ్ళు.

చౌకధరలకు విజ్ఞానశాస్త్ర గ్రంథాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 4

శాస్త్ర విజ్ఞాన గ్రంథాలను చౌకధరలకు భారీ యెత్తున సరఫరా చేసి భారతదేశానికి సహాయ పడడానికి రష్యా, అమెరికా, బ్రిటన్ దేశాలు అంగీకరించినాయని, యీ దినం ఇక్కడికి వచ్చిన కేంద్ర విద్యామంత్రి శ్రీ యు. సి. చాగ్లా అన్నారు.

విజ్ఞాన శాస్త్రం, ఇంజనీరింగు, వైద్య శాస్త్రాల పాఠ్యగ్రంథాలలో అత్యధిక భాగం, ఒక ప్రణాళికాబద్ధ కార్యక్రమం ప్రకారం దేశంలోనే అచ్చువేయబడి సంపాకం చేయబడుతాయని ఆయన అన్నారు.

ఈ ఉదయం ప్రాంతీయ పరిశోధనాగారం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఆయన యీ విషయాలు వెల్లడించినారు.

విదేశాలలో నివశిస్తున్న భారతీయ శాస్త్రజ్ఞులను మన దేశంలోనే వినియోగించగల అవకాశంవుంది. గనుక వారు మాతృదేశానికి తిరిగి రావచ్చునని ఆయన అన్నారు.

అఖిల భారత విద్యా సర్వేకు రాష్ట్రాలలో అత్యధిక భాగం సమ్మతించినా, కానీ, విద్యను ఉమ్మడి అంశం (కాన్‌కరంట్‌సబ్జెక్ట్)గా చేయడంలో కొన్ని యిబ్బందులు వున్నాయని ఆయన అన్నారు.

హాజీ యాత్రికులకు రైళ్లలో రక్షణ

రైల్వే మంత్రి శ్రీ దానప్ప ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

హాజీ యాత్రికులను సురక్షితంగా పంపేటందుకై భారత పోలీసులూ, రైల్వేరక్షణ బలగాలు గట్టిశ్రద్ధ తీసుకొంటున్నాయని రైల్వే మంత్రి శ్రీ దానప్ప లోక్ సభలో ప్రకటించారు పాకిస్తాన్‌లో గుండ్రగోళాలు జరుగుతున్న దృష్ట్యా ఈ పక్షేక శ్రద్ధ తీసుకొన్నామని చెప్పారు.

మార్చి 26 న కుర్జేలా వద్ద ఒక రైలు పెట్టెలో మర్దనలు జరగడం గురించి ప్రకటన చేస్తూ ఆయన ఈ విషయం తెలిపాడు.

ఆ గుండ్రగోళం జరిగినప్పుడు అక్కడి కక్కడ ఒక రైల్వే కానిస్టేబులూ, ఒక ప్రయాణీకురాలూ మరణించారనీ, తర్వాత కుర్జేలా వద్ద జరిగిన కొట్లాటలో ముగ్గురు వెంటనే మరణించారనీ, గాయపడ్డ వదకొండుగురిలో తర్వాత నలుగురు చనిపోయారనీ ఆయన చెప్పారు.

ఇతరప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఆయన ఇల్లా అన్నాడు:

మార్చి 26 న మణిపూర్ రోడ్‌వద్ద నిలుపబడిన ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు బెటాలియనుకుచెందిన కొందరుపోలీసులు పెలవుమీద ఇంటికి వెడుతూ అస్సాం మెయిల్‌లో వస్తున్నారు. ఐది అఖదునవున్న మూడవ తరగతి పెట్టెలో వాడు ఎక్కేడు. అందులో కొందరు హాజీ యాత్రికులున్నారు.

ఐదిలో ఏదో మాట మాటవచ్చి ఒక యాత్రికుడు కైత్రాంతో ఓ పోలీసునూ, ఒక ప్రయాణీకురాలినీ, ఒకచిన్నబిడ్డనూ పొడిచాడు. మొదటి యిద్దరూ అక్కడి కక్కడే చచ్చిపోయారు. దానితో పెట్టెలో కొట్లాట ప్రారంభమయింది. ఈ లోపున ఐది కుర్జేలా చేరింది. అప్పటికి మధ్యాహ్నం 1.30 గం. ఐ అయింది. పెట్టె వద్ద జరుగుతున్న కొట్లాట చూసి మిగతా ప్రయాణీకులుకూడా వచ్చి పడ్డారు.

వెంటనే పూర్తి యాత్రిల్లో మా జి స్టేటు, పోలీసు సూపరింటెండెంటూ పోలీసు బలగంతో వచ్చారు. త్వరలోనే పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

కుర్జేటా ఘర్షణలలో ముగ్గురు అక్కడే చనిపోయారు. పదకొండుమంది గాయపడ్డారు. వారిలోనలుగురుతర్వాత మరణించారు.

భోపాల్ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

తిరిగి తెరిపించాలని కార్మికన్యాయస్థానంలో కేసు

భోపాల్, ఏప్రిల్ 3

భోపాల్ సమీపంలోని భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని మూసివేసిన మానేజిమెంటు చర్యను సవాలుచేస్తూ ఫ్యాక్టరీ కార్మిక సంఘం నేడిక్కడ కార్మిక న్యాయస్థానంలో పిటీషను వేసింది. 1958-59 నాటికి సోవియట్ యూనియన్‌లో మరణాలు నూటికి 75 వంతులు తగ్గాయి. వెయ్యికి 7.4 మరణా లుండేవి. 1961లో అది 7.2 మాత్రమే వుంది.

1962 లో అన్ని దేశాలలో లాగనే తీవ్రమైన అంటు వ్యాధుల మూలంగా సోవియట్ యూనియన్‌లోకూడ మరణాల సంఖ్య పెరిగింది. వెయ్యికి 7.5 అయింది. అయినప్పటికికూడ అది బ్రిటన్‌లోని మరణాల సంఖ్య కంటే 37 శాతం తక్కువ. ఫ్రాన్సుకంటే 35 శాతం తక్కువ. అమెరికా కంటే 21 శాతం తక్కువ. ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత తక్కువ మరణాలు సంభవించే దేశంగానే సోవియట్ యూనియన్ వుంది.

సోవియట్ యూనియన్‌లో శిశు మరణాలు బాగా తగ్గిపోయాయి. విప్లవానికి పూర్వంతో పోల్చిచూస్తే 1961 నాటికి అవి 88.8 శాతం తగ్గాయి. 1913 లో ఒక ఏడాదిలోయినా బ్రతకకుండా మరణించే శిశువులసంఖ్య నూటికి 27 కంటే ఎక్కువే వుండేది. ఇప్పుడది నూటికి 3 కంటే ఎక్కువ లేదు.

1-5 సంవత్సరాలమధ్య మరణించే పిల్లల సంఖ్యకూడా చాలాతగ్గింది. 1926-27 తో పోల్చిచూస్తే 1955-59 నాటికది 87-89 శాతం తగ్గింది.

అంతర్జాతీయ లెక్కల జాబితా ప్రకారం ఎక్కువ జీవన ప్రమాణాలుగల దేశాలలో జీవించే ప్రజలకంటే తక్కువజీవనప్రమాణాలుగల దేశాలలో జీవించే ప్రజల ఆయుర్దాయం 50 శాతం తక్కువగా వుంది.

జారు చక్రవర్తుల రష్యాలో అన్ని దేశాల కంటే మరణాలు ఎక్కువగా వుండేవి. దాహాషా ఆయుర్దాయం 32 సంవత్సరాలు వుండేది. 1926 - 27 లో సోవియట్ యూనియన్‌లో దాహాషా ఆయుర్దాయం 44 ఏళ్ళు. 1958-59 లో 69 ఏళ్ళు. 1960-61 లో 70 ఏళ్ళు.

మత సామ్యరస్యం

(1వ పేజీ తరువాయి)

హామీ ఇచ్చిందని కాశ్మీర్ ప్రధాని అన్నారు.

ఈ స్వాతంత్ర్యాన్ని పైశ్వరవర్తనకు వినియోగించుకొని అల్లర్లు చేసేవాళ్ళు మొత్తం దేశానికి శత్రువులుగా పరిగణింపబడుతారు.

నిర్దుష్టమైన ఆలోచనకు అనువైన వాతావరణాన్ని సృష్టించే ఉద్దేశంతో షేక్ మహమ్మద్ అబ్దుల్లానూ, ఇతర కేసులలోని యితర ముద్దాయిలనూ విడుదల చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ సాదిక్ అన్నారు. కానీ, రాష్ట్రంలో శాంతిభంగం చేయడానికి పూనుకున్న కొన్నివర్గాలకు యిది తత్తరపాటుకలిగించింది. అవర్గాలునిర్దాక్షిణ్యంగా ఆణచివేయబడుతాయి. హజరత్‌బాల్ ఖానీ కేసును ఉపసంహరించుకోడానికి ప్రభుత్వం నిర్ణయించిందనీ, బాంబుకేసు ఉపసంహరణఆలోచనలోవుందనీ ఆయనఅన్నారు. రాష్ట్రంలో మామూలు పరిస్థితిని సంపూర్ణంగా నెలకొల్పే ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఈ చర్యలు తీసుకోబడినాయి.

రాష్ట్ర వనులను సక్రమంగా వినియోగించడానికి తగిన చర్యలకు ప్రభుత్వము తుదిరూపు లిస్తున్నదని శ్రీ సాదిక్ అన్నారు. దారిద్ర్యం నిర్మూలించబడుతుందనీ, లంచగొండితనాన్ని నిర్మూలించడానికి త్వరలోనే కొత్త చర్యలు ప్రవేశపెట్టబడతాయనీ ఆయన అన్నారు.

అంతకుముందు రాజకీయ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, ప్రధానునికి వాక్ స్వాతంత్ర్యం యివ్వబడుతుందనీ, యిందుకు సంబంధించిన కొన్ని చర్యలు ఇప్పటికే తీసుకోబడినాయనీ, యీ చర్యల వలన రాష్ట్రంలోని రాజకీయవాతావరణం మామూలు స్థితికి వస్తున్నదనీ ఆయన అన్నారు.

విమానాశ్రయం నుండి ప్రధాని అధికార నివాస గృహానికి గల దారి 11 మైళ్ళ పొడుగునా అలంకరింపబడింది. దారి కిరు ప్రక్కలా వేలకొలది జనం "సాదిక్ సాహెబ్ జిందాబాద్," "ప్రధాని నెహ్రూ జిందాబాద్" వంటి నినాదాలతో స్వాగతం చెప్పారు.

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడు షేక్‌అబ్దుల్లాను జైల్లో కలుసుకొని 75 నిమిషాలసేపు అయనతో గడిపారు.

దేశవిశాలప్రయోజనాలకు షేక్ అబ్దుల్లా విడుదల కోడ్పడుతుందని శ్రీ తారాసింగ్ అటు తర్వాత పత్రికలవాళ్ళతో అన్నారు. రాష్ట్రంలో మత సామరస్యం కొరకు శ్రీ షేక్ అబ్దుల్లా కృషిచేస్తామన్నారని ఆయన అన్నారు. కాశ్మీర్ భవిష్యం కాశ్మీర్ ప్రజల అభిప్రాయంతో ముడివడివుందని శ్రీ షేక్ అబ్దుల్లా అన్నారని శ్రీ తారాసింగ్ అన్